# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

శుక్రవారం | 8 | ఆగస్టు | 2025 | పేజీలు: 10




## విద్యాలయాల్లో ముందస్తు రక్షాబంధన్

4





# ఇంకెన్నాళ్లు ఈ గోసలు

## మారవ వాంకిడి వారసంతలో నెలకొన్న సమస్యలు

- దబ్బులు వసూలు చేసి రశీదు ఇవ్వని గుత్తేదారులు
- వర్షాలు వచ్చినప్పుడల్లా బురదమయంగా సంత
- పట్టించుకోని అధికారులు

చెబుతూ పోతే తీరునా, రాస్తూ పోతే మారున,ఎన్నడూ తీరునూ ఈ వాంకిడి వారసంతలోని కూరుకుపోయిన సమస్యలు ఎవరు తీర్చును ఈ సమస్యలు.. ఈ కనీస సమస్యలు ఈ జన్మలో నైనా పరిష్కారం అయ్యేనా! కోపం, కక్ష,రాగద్వేశం ఉంటే ఒకేసారి చంపేయండి. బతుకు కోసం బతుకు తున్న పేదలైనా మమ్మల్ని ఎందుకిలా సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నారు. ఇది బ్రహ్మ రాసిన తలరాత నా..లేదా వాంకిడి వారసంతనే..ఒక తీరని సమస్యల వలయమా? కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలో ప్రతి గురువారం కొనసాగుతున్న వారసంతా అద్వాన్నంగా తయారైందని వ్యాపారస్తులు, వినియోగదాలు, మండల ప్రజలు వాపోతున్నారు. ఈ సందర్భంగా ప్రజలు, వ్యాపారస్తులు మాట్లాడుతూ, అధికారులకు పలుమార్లు విన్నవించిన ఫలితం లేదని ఆరోపించారు. వర్షాలు వచ్చినప్పుడల్లా బురదమయంగా వారపు సంత ఉండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటమని వాపోతున్నారు. సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు.



6

## జిల్లాలో సంపూర్ణ అక్షరాస్యతకు కృషి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

9





కలెక్టర్ అభిలాష అభినవ్

## పశువులకు వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోండి

2

# పశువులకు వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోండి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**లక్ష్మణ చాంద, ఆగస్టు 7(ప్రజాజ్యోతి) :** పశువులకు వ్యాధులు ప్రబల కుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం రోజున లక్ష్మణ చాంద మండలంలోని కనకాపూర్ గ్రామంలో నిర్వహించిన పశువుల టీకాలు వేసే కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా పశువైద్యులతో కలెక్టర్ మాట్లాడి బ్లూ టంగ్ వ్యాధి నివారణకు ఇచ్చే టీకాల వివరాలు అడిగి తెలుసుకున్నారు.వ్యాక్సినేషన్‌కు సంబంధించిన రిజిస్టర్లు, నమోదు వివరాలను తనిఖీ చేశారు. వర్షాకాలంలో వ్యాధులు విస్తరించే ప్రమాదం ఎక్కువగా ఉండడంతో, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పశువుల్లో అనుమానాస్పద లక్షణాలు కనిపించిన వెంటనే పశువైద్యులను సంప్రదించాలని రైతులకు సూచించారు. టీకాల కార్యక్రమాలను సమయానికి పూర్తి చేయాలని, పశు రైతులు తమ పశువులకు విధిగా టీకాలు వేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అంబాజీ, ఎంపిడిఓ రాధా రాథోడ్, పశువైద్య అధికారి శ్రీనివాస్, పశు వైద్య సహాయకురాలు దీపిక, మాజీ సర్పంచులు సుక్కు ముత్తన్న, మేకల రాజేందర్, అధికారులు, పశు వైద్య సిబ్బంది,గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం



**రామకృష్ణాపూర్, ఆగస్టు 7(ప్రజాజ్యోతి) :** రామకృష్ణాపూర్ పట్టణంలో పద్మశాలి సంక్షేమ ఆధ్వర్యంలో అధ్యక్షుడు వనం సత్యనారాయణ అధ్యక్షతన జాతీయ చేనేత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల బాంధవులు పురవీధుల గుండా పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అధ్యక్షులు వనం సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే నెలకు 20 వేల రూపాయల గిట్టుబాటు అయ్యే విధంగా చేనేత కార్మికులకు పని కల్పించాలని, ఉచిత కరెంటు అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ ఎత్తివేయాలని, నేతన్న తయారుచేసిన వస్త్రాలను అన్ని రంగాల్లో ఉన్న కార్మికులకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆడెపు తిరుపతి, కోశాధికారి వేముల వెంకటేశం, ఉపాధ్యక్షులు ఆడెపు కృష్ణ కుమార్, అక్క పెల్లి సమ్మయ్య, సహాయ కార్యదర్శి వేముల అశోక్, స్టీరింగ్ కమిటీ అధ్యక్షులు బొద్దుల మల్లేష్, స్టీరింగ్ కమిటీ సభ్యులు ఇప్పకాయల లింగయ్య, బూర సారంగపాణి, ఆడెపు లక్ష్మణ్, సాంబారు వెంకటస్వామి, జెయింట్ సెక్రటరీ బండారు రవీందర్, ఆర్గనైజర్ సెక్రెటరీ కొండ కుమార్, మెరుగు రమేష్, బొద్దుల ప్రేమ్ సాగర్, వనం యాదగిరి, గుజ్జ మల్లేష్, హనుమాన్ల తిరుపతి, ఇసుక వెంకటస్వామి, గజంగి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# బైక్ అదుపు తప్పి ఆర్టీఐ రిపోర్టార్‌కు గాయాలు



**వాంకిడి, ఆగస్టు 7(ప్రజాజ్యోతి) :** కుంరంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా లోని చింతలమానే పల్లి మండలంలోని రుద్రాపూర్ స్మశాన వాటిక సమీపంలో బైక్ అదుపు తప్పి బెజ్జూర్ మండలం లంబడి గూడ గ్రామానికి చెందిన కుమ్మరి లింగయ్య బైక్ అదుపుతప్పి , ముఖంపై గాయాలు అయ్యాయి ,స్థానికులు అంబులెన్స్ కు చరవాణి ద్వారా సమాచారం అందించడంతో బెజ్జూర్ ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించినట్లు స్థానికులు తెలిపారు.

# మున్సిపాలిటీ ప్రతిష్టకు భంగం కలిగించేందుకే అసత్య ప్రచారం

**మురళీకృష్ణ, మున్సిపల్ కమీషనర్**



**చెన్నూరు, ఆగస్టు 7(ప్రజాజ్యోతి) :** చెన్నూరు మున్సిపాలిటీ పరిధిలోని పలు అభివృద్ధి పనులు ఆలస్యం అయిన కారణంగానే పలువురు కాంట్రాక్టర్లకు బిల్లుల మంజూరు ఆలస్యం అయిందని గురువారం రోజున మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చెన్నూరు మున్సిపల్ కమీషనర్ మురళీకృష్ణ తెలిపారు. గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో ప్రతిపాదించిన అభివృద్ధి పనులను ఆలస్యంగా పూర్తి చేసిన ఓ కాంట్రాక్టర్ బుధవారం రోజున కార్యాలయానికి వచ్చి తమ పట్ల దురుసుగా ప్రవర్తించాడని, నిజానికి అతను పూర్తి చేసిన అభివృద్ధి పనులకు సంబందించిన ఫైలు తన వద్దకు 5రోజుల కిందటే సిబ్బంది తీసుకువచ్చారని, ఫైలు పూర్తిగా పరిశీలించకుండానే బిల్లులు మంజూరు చేయాలని కాంట్రాక్టర్ ఒత్తిడి తీసుకురావడం సమంజసం కాదని, ఇది కేవలం కాంట్రాక్టర్ మున్సిపాలిటీ ప్రతిష్టకు భంగం కలిగించాలనే ఉద్దేశ్యంతో మాత్రమే అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నాడని, అతను పూర్తి చేసిన అభివృద్ధి పనులకు సంబదించిన నివేదికలను పూర్తిగా పరిశీలించిన తర్వాతే బిల్లులు మంజూరు చేసి జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేస్తామని మురళీకృష్ణ తెలిపారు.

# ఘనంగా శ్రీతని జన్మదిన వేడుకలు



**మంచిర్యాల, ఆగస్టు 7 (ప్రజా జ్యోతి) :** సామాజిక సేవలో ప్రతి ఒక్క రూ ముందుండాలని రెడ్‌క్రాస్ సంస్థ చైర్మన్ కంకణాల భాస్కరరెడ్డి, సీనియర్ నాయ కులు తుల మధుసూదనరావు పిలుపునిచ్చారు. గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆనంద నిలయంలో వేల్పుల సాగర్, మౌనికల కుమార్తె శ్రీతని జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యామిలీ ఫ్రెండ్స్ సంస్థ ఆధ్వర్యంలో ఆశ్రమంలో ఉన్న చిన్నారులు, వృద్ధులకు అన్నదానం, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "ఆశ్రమాల్లో వివిధ కారణాల వల్ల ఆశ్రయం పొందిన నిరుపేదలకు బాసటగా నిలవడం మనందరి బాధ్యత. మహనీయులు చూపిన మార్గంలో నడుస్తూ, శుభాకార్యాల సమయంలో మాత్రమే కాకుండా ఏ సందర్భమైనా నిస్సహాయులకు తోడుగా ఉండాలి. రాజ్యాంగం హామీ ఇచ్చిన కూడు, గుడ్డ, విద్య, వైద్యం వంటి అవసరాల కోసం తోటి వారికి సహాయపడే తత్వం ప్రతి ఒక్కరిలో ఉండాలి" అని వ్యాఖ్యానించారు.కార్యక్రమంలో మౌనిక, శ్రీతని, సితార, విజయ్, ప్రదీప్, ధర్మేందర్, ప్రవీణ్, వాణి, భార్గవి, రాణి, అనూష, నాగమణి, బిక్షపతి, శ్రీనివాస్, రాజమల్లు, సంతోష్, జనార్దన్, సుధా, రాజ్ కుమార్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్ ను కలిసిన భైంసా సబ్ కలెక్టర్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి , ఆగస్టు 7 (ప్రజాజ్యోతి) :** గురువారం భైంసా సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన అజ్మీరా సంకేత్ కుమార్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో పుష్పగుచ్చన్ని అందజేసి మర్యాద పూర్వకంగా కలిశారు. కలెక్టర్ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా స్థితిగతులపై చర్చించారు.

# విచిత్రమైన యుద్ధం, వాటర్ బాటిళ్లు విసిరేసే యుద్ధం





**ఆసిఫాబాద్, ఆగస్టు 7(ప్రజాజ్యోతి) :** ఒక సినిమాలో సినిమా హీరో బాలక్రిష్ణ కత్తులతో కాదురా కంటి చూపుతో చంపేస్తా అంటూ డైలాడ్ గుర్తుకొస్తుంది.ఈ సంఘటన చూస్తే.. కత్తుల యుద్ధం,పిడిగుద్దుల యుద్ధం,డైలాగ్ వార్ యుద్ధం, బెదిరింపుల యుద్ధం, ఇలా యుద్ధాలు చూశాము. ఇది మాత్రం వాటర్ బాటిళ్లు విసిరేసే యుద్ధం, ఇది చేసింది. సామాన్య ప్రజలు కాదు సుమా అధికారంలో ఉన్న ఎమ్మెల్యే, అధికార కాంగ్రెస్ పార్టీలో ఉన్న నాయకుడి మధ్యలో జరిగిన వాటర్ బాటిళ్ల యుద్ధం ఇలాంటి యుద్ధం కూడా ఉంటుందా అనేది వెలుగులోకి వచ్చింది. అంటున్నారు. చూసిన ప్రజానీకం.అందుబాటులో వాటర్ బాటిళ్లు ఉండటంతో సరిపోయింది. అనుకోకుండా మారణాయుధాలు ఉంటే పరిస్థితి ఏమవుతుండేనో అని ప్రజల్లోని గుసగుసలు వినిపిస్తున్నాయి. కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో గందరగోళం కాస్తా ఘర్షణకు తీవ్రస్థాయిలో దారి తీసింది. ఎమ్మెల్యే కోవాలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ అజ్మీర శ్యాం నాయక్ పై కోపకృతమై వాటర్ బాటిల్తో కొట్టేంత వరకు చేరింది.గురువారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్లో గల రైతు వేదికలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగిన విషయం తెల్సిందే. ఈ రేషన్ కార్డుల పంపిణీకి ఆసిఫాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోవాలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ అజ్మీర శ్యాం నాయక్ హాజరయ్యారు.ఎమ్మెల్యే కోవాలక్ష్మి మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన పనులను వివరించారు. ఆమెను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్యామ్ నాయక్ అడ్డుకున్నారు. గత ప్రభుత్వ విషయాలు ఎందుకు మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. దీంతో శ్యాం నాయక్,ఎమ్మెల్యే కోవా లక్ష్మి మధ్య మాట మాట పెరిగి ఎమ్మెల్యే కోవాలక్ష్మి తీవ్రస్థాయిలో కోపకృతమై రసాబాసకు దారి తీసింది. ఇద్దరి మధ్య మాటలు యుద్ధం తార స్థాయికి చేరుకొంది. ఈ క్రమంలో శ్యాం నాయక్ పై ఎమ్మెల్యే కోవలక్ష్మి అక్కడే ఉన్న వాటర్ బాటిల్లను విసిరే సింది. ఇంతలో ఒక్కసారిగా ఇలా ఎమ్మెల్యే ప్రవర్తన చూసి ఖంగుతిన్న కాంగ్రెస్ నేత శ్యాంనాయక్, ఆయన అనుచరులు ఎమ్మెల్యేను అడ్డుకునేందుకు యత్నించారు. ఈవిధంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య వాగ్వాదం బాగానే చోటు చేసుకుంది. ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా శ్యాంనాయక్ అనుచరులు నినాదాలు చేశారు. కాంగ్రెస్ నేత శ్యాంనాయక్ మాట్లాడుతూ.. ఈవిధంగా అధికారంలో ఉన్న ఎమ్మెల్యే తనపై బాటిళ్లతో దాడి చేయడం సరికాదన్నారు. ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈవిధంగా చిల్లరగా చేసే గల్లీలో తాగుబోతుల చేసే గోడవలగా వాటిర్ బాటిల్స్ లను అవహేళనగా అవమానకరంగ విసిరేయడం, ప్రజలను పరిపాలించే ఎమ్మెల్యే, నాయకులే ప్రజలు తప్పులు ఒప్పులను సర్దిచెప్పి ఓదార్చే ఇలాంటి ఎమ్మెల్యేనే జిల్లాలో ఇలా ఉండటం దురదృష్టకరమని ఆరోపించారు. బీఆర్ఎస్ అధిష్టానం ఆమెతో రాజీనామా చేయించాలని కోరారు. శ్యాంనాయక్ ఆరోపణలై ఎమ్మెల్యే కోవాలక్ష్మి స్పందించారు. ఎలాంటి ప్రొటోకాల్ లేని వ్యక్తి కాంగ్రెస్ నాయకుడు శ్యాం నాయక్ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు.తను ఒక ఆదివాసీ మహిళ అనిచూడకుండా కిరాయి మనుషులతో భయపెట్టాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇలాంటి వారికి కాంగ్రెస్ అధిష్ఠానం బుద్ధి చెప్పాలని ఒకరిపై ఒకరు ఆరోపణలు యుద్దం జరిగింది. ఇలా పరిపాలించే నాయకులే కొట్టుకోవడం ఏంటని ప్రజలు అయోమయంలో పడిపోయారు.

# నిరు పేదల కళ్ళల్లో వెలుగు నింపిన మంచిర్యాల చారిటబుల్ ట్రస్ట్ అండ్ లయన్స్ క్లబ్స్

## ఆనందాన్ని వ్యక్తం చేసిన 47 మంది ఐ- పేషెంట్స్ , కుటుంబ సభ్యులు






మంచిర్యాల, ఆగస్టు 7(ప్రజాజ్యోతి) : లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ డాక్టర్ భాస్కర్ ఉదార నేత్ర వైద్యాశాల రేకుర్తి సౌజన్యంతో, వైస్ చైర్మన్ లయన్ చిదురా సురేష్ సహకారంతో మంచిర్యాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ గోల్డెన్ జూబ్లీ, స్థానిక లయన్స్ క్లబ్స్ సహకారంతో ఈ నెల 5 న ఉచిత నేత్ర వైద్య శిభిరానని మంచిర్యాల లయన్స్ భవన్ లో నిర్వహించి 47 మందిని కంటి ఆపరేషన్ కోసం రేకుర్తికి పంపించారు.రేకుర్తి ఆసుపత్రిలో ఈ 47 మంది ని కంటి ఆపరేషన్ విజయవంతమై కంటి ఆపరేషన్ చేయించుకున్న వారందరు గురువారం మంచిర్యాలకు తిరిగి వచ్చారు.ఈ సందర్భముగా మంచిర్యాల చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి లయన్ భాస్కర్ రెడ్డి,రీజియన్ చైర్పర్సన్ లయన్ కొత్త సురేందర్, లయన్ డాక్టర్ కె. సుగుణాకర్ రెడ్డి, లయన్ సిరిపురం శ్రీనివాస్, జోన్ చైర్పర్సన్ లయన్ మోదుంపురం వెంకటేశ్వర్,లయన్ చందూరి మహేందర్, లయన్ డాక్టర్ లత జెట్టి లు కంటి ఆపరేషన్ చేయించుకొని మంచిర్యాలకు వచ్చిన వారిని చూసి హర్షాన్ని వ్యక్తం చేసి , ఆప్యాయతగా అందరిని పలుకరిస్తూ స్వాగతం పలికి క్షేమసమాచారంను అడిగి తెలుసుకున్నారు. వారిని ఉద్దేశించి వక్తలు మాట్లాడారు. రేకుర్తి డాక్టర్లు సూచించిన విధంగా కంటి చుక్కల మందులు వాడుతూ, అన్ని విధాలుగా జాగ్రత్తలు తీసుకు వాలని, ఈ నెల 11న రేకుర్తి వైద్య పరీక్ష కోసం మరోసారి ఆసుపత్రికి తప్పకుండ వెళ్లి డాక్టర్లను సంప్రదించాలని కోరారు. అనంతరం కంటి ఆపరేషన్ చేయించుకున్న వారికి అందరికి పండ్లను పంపిణి చేశారు.ఈ శిభిరానికి హాజరు కాని వారు ఈ నెల 25 న చెన్నూరులో జరుగబోయే ఉచిత కంటి శిభిరానికి రాచ్చని తెలిపారు. కంటి ఆపరేషన్ ద్వారా చూపును పొందిన వారు మాట్లాఫారు .వారి ఆనందాన్ని వ్యక్తం చేస్తూ తమకు కంటిలో వెలుగు నింపి జీవితాన్ని సుఖమయం చేశారని, అందుకు కారణమైన మంచిర్యాల చారిటబుల్ ట్రస్ట్, లయన్స్ క్లబ్స్ నిర్వహకులకు హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ భాస్కర్ రెడ్డి, లయన్ కొత్త సురేందర్,లయన్ డాక్టర్ కె. సుగుణాకర్ రెడ్డి,లయన్ సిరిపురం శ్రీనివాస్, లయన్ మోదుంపురం వెంకటేశ్వర్, లయన్ చందూరి మహేందర్, లయన్ డాక్టర్ జెట్టి లత,ఐ వాలంటీర్లుగౌతమిశ్రీ, అదునూరి నరేష్,ఎస్ కె గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆదివాసి దినోత్సవ సభను విజయవంతం చేయాలి



కాసిపేట, ఆగస్టు 7(ప్రజాజ్యోతి) : అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ప్రపంచవ్యాప్తంగా నిర్వహించబడుతుంది. ఆదివాసుల హక్కుల పరిరక్షణ కోసం ఈ దినోత్సవం నిర్వహించాలని 1994లో ఐక్య రాజ్య సమితి ప్రకటించింది. ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను మంచిర్యాల జిల్లా కేంద్రంలోని వైశ్య భవనంలో ఈ నెల 9న నిర్వహించనున్నరూ ప్రపంచ ఆదివాసి దినోత్సవ సభను విజయవంతం చేయాలని కాసిపేట మండలంలోని ఆదివాసి కుల సంఘాలు విద్యార్థి ఉపాధ్యాయ ప్రజా సంఘాలు మేధావులు అందరూ మండలంలోని ప్రతి ఆదివాసి గ్రామాలలో ఆగస్టు 9న జెండా పండుగ నిర్వహించి జిల్లా కేంద్రంలో జరిగే ట్రైబల్ డే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు గురువారం కాసిపేట మండలలోని కొండాపూర్ యాప వద్ద కుంరం భీము విగ్రహం ముందు ఆదివాసి వివిధ సంఘాల ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశారు ప్రభుత్వాలు మారుతున్నా ఆదివాసీలు అభివృద్ధికి అమడదూరంలోనే ఉన్నారన్నారు.జిల్లా కేంద్రంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి గిరిజన ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కనక రాజు మడావి వెంకటేష్ మడవి గంగారం కోడప అనంతరావు కుమ్రం జనార్ధన్ పెంద్రం శంకర్ ఆత్రం మహేష్ సంర్ర భూమయ్య కుర్సింగ అచ్యుతరావు మహిళా నాయకురాలు రాధా పెంద్రం ప్రభాకర్ కోడప జై రాం కుర్సింగ తిరుపతి వల్క చిలుకయ్య తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల అక్రమ అరెస్టులు ఖండించిన సిఐటియు

- మంచిర్యాల జిల్లా కేంద్రంలో ప్లే కార్డుల ప్రదర్శన
- దుంపల రంజిత్ కుమార్ సిఐటియు జిల్లా కార్యదర్శి




మంచిర్యాల, ఆగస్టు 7(ప్రజాజ్యోతి) : మధ్యాహ్న భోజన కార్మిక సంఘం (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా హైదరాబాద్ వెళ్తున్న , వెళ్లిన మధ్యాహ్న భోజన కార్మికుల అక్రమ అరెస్టులు, కార్మికులపై జరిగిన దాడిని నిరసిస్తూ గురువారం మధ్యాహ్నం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకులు, కార్యక్రట్లు ప్లే కార్డుల ప్రదర్శన నిర్వహించారు . ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మిక సంఘం (సిఐటియు) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాసరి రాజేశ్వరి, ఎండి రఫీయా లు మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చాలని , తమ పెండింగ్ బిల్లులను చెల్లించాలని, కొత్త మెనూ కు బడ్జెట్ ను పెంచాలని తదితరు డిమాండ్ల పైన హైదరాబాద్ కు పోతే ఈ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసుల చేత అక్రమంగా అరెస్టు చేసి , మాట్లాడిన నాయకుల పైన కార్మికుల పైన దాడి చేయడం జరిగిందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెప్పే కాంగ్రెస్ పాలన అంటే ఇదేనా, మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్ర వ్యాప్త సమ్మె చేస్తామన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ, నిన్న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికుల అక్రమ అరెస్టులను , దాడులను సిఐటియు మంచిర్యాల జిల్లా కమిటీగా ఖండిస్తున్నామన్నారు . కార్మికులు అంటే ఒకరి కింద పని చేసే బానిసలు కాదన్నారు . అదేవిధంగా గురువారం ఉదయం నుంచి ఎవరో అధికారులు మధ్యాహ్న భోజన కార్మికులకు ఫోన్లు చేసి మీరు ఏ సంఘంలో ఉన్నారు, మీ ఆధార్ కార్డు ల వివరాలు చెప్పాలని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, కార్మికులను ఇబ్బందులు పెట్టి, భయాభ్రాంతులకు గురి చేస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం (సిఐటియు) నాయకులు మానస, పద్మ, వెంకటమ్మ, కళావతి, నహీమున్నిసా, విజయ, భాగ్య, తదితరులు పాల్గొన్నారు.

# టేకు చెట్లు నరికిన వారిపై కేసు నమోదు



జన్నారం, ఆగస్టు 7 (ప్రజా జ్యోతి) : జన్నారం డివిజన్లోని పైడిపల్లి బీట్ లో అక్రమంగా టేకు చెట్లు నరికిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎఫ్ఆర్ఓ సుష్మారావు తెలిపారు.మండలంలోని బొమ్మేన గ్రామానికి చెందిన మైనేని తిరుపతి, మైనేని సురేష్,చింతగూడా గ్రామానికి చెందిన డేగ మహేష్,కండ్లే కమలాకర్, ఎండి తహార్ పాషా లు పైడిపెల్లి బీట్ లో అక్రమంగా టేకు చెట్లు నరకడంతో వారిపై కేసులు నమోదుచేశారు. చింతగూడ గ్రామానికి చెందిన కండ్లే కమలాకర్ ను మండల తహశీల్దార్ రాజా మనోహర్ రెడ్డి ఎదుట బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అక్రమంగా టేకు చెట్లు నరికిన రవాణా చేసిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్.ఎస్. ఓ శివకుమార్,ఎఫ్.బి.ఓ లాలు బాయ్, కానిస్టేబుల్ చంద్రమౌళి లు పాల్గొన్నారుజ


# సిర్పూర్(టి) రేంజ్‌లో ఎన్టీసీఏ అధికారుల పర్యటన



సిర్పూర్ టౌన్, ఆగస్టు 7(ప్రజాజ్యోతి) : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) రేంజ్ పరిధిలోని అటవీ ప్రాంతంలో రైల్వేశాఖ 3వ లైన్ నిర్మాణ పనులను ఎన్టీసీఏ అధికారిని హరిణి పరిశీలించారు. అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల రాకపోకలకు అనుకూలంగా ఉండేందుకు ఓవర్ బ్రిడ్జ్ లను ఏర్పాటు చేయాల్సిన ప్రాంతాలను పరిశీలించి, పలు సూచనలు చేశారు. అనంతరం ఇటుకలపహాడ్ ప్లాంటేషన్ ను సందర్శించి, టైగర్ ట్రాకింగ్ చేస్తున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీసీఏ అధికారులతో పాటు కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫీల్డ్ డైరెక్టర్ శాంతారాం, డిఎఫ్వో నీరజ్ కుమార్ టిబ్రెవాల్, ఎఫ్డివో సుశాంత్ బోబడే మరియు బెల్లంపల్లి ఎఫ్ఆర్వో పూర్ణచందర్, సిర్పూర్ ఇంచార్జ్ ఎఫ్ఆర్వో ప్రవీణ్ కుమార్, రైల్వే అధికారులు మరియు సిర్పూర్ రేంజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవముగా పవిత్రోత్సవములు





దండేపల్లి, ఆగస్టు 7(ప్రజాజ్యోతి) : మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలంలోని తెలంగాణ అన్నవరంగా ప్రసిద్ధి చెందిన గూడెం శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానములో మూడు రోజుల పాటు ఆలయ పవిత్రోత్సవములో భాగంగా మూడవ రోజు మహా పూర్ణాహుతి, పవిత్ర అవరో హణము, స్నపన తిరుమంజనం, కుంభ ప్రోక్షణ, హారతి, మంత్ర పుష్పం, మహదాశీర్వచనము,తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమలను నిర్వహిం చారు. ఈ కార్యక్ర మంలో యజ్ఞాచార్యులు అభిరామచార్యులు,ముఖ్య అర్చకులు గోవర్ధన రఘు స్వామి, వేదపండితులు డి. నారాయణ శర్మ,జి. భరత్ శర్మ,అర్చకులు జి. సంపత్ స్వామి, జి.సురేష్ కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, పాల్గొన్నారు.

## బోరిగాం ప్రాథమిక పాఠశాలలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

లక్ష్మణ చాంద, ఆగస్టు 7 (ప్రజా జ్యోతి) : లక్ష్మణ చాంద మండలంలోని బోరి గాం ప్రాథమిక పాఠశాలలో గురు వారం రోజున రక్షాబంధన్‌ను విద్యార్థులతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయురాలు మంజుల మాట్లాడుతు విద్యార్థులలో ప్రేమ, అనురాగం ఆప్యాయతతో పాటు సోదర భావాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ రాఖీ పండుగను పాఠశాలలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రతి సంవత్సరం సాంప్రదాయంగా శ్రావణమాసంలో జరుపుకునే ఈ పండగ విద్యార్థుల మధ్య స్నేహభావం, సోదర భావం, పెంపొందిస్తుందని ఈ పండగతో పాఠశాల విద్యార్థులలో ఆనందోత్సాహాలు వెల్లి విరుస్తున్నాయని తెలిపారు. అందుకే ప్రతి సంవత్సరం పాఠశాలలో నిర్వహిస్తున్నామన్నారు.




## విద్యాలయాల్లో ముందస్తు రక్షాబంధన్



ఖానాపూర్, ఆగస్టు 7(ప్రజాజ్యోతి) : అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్ రాఖీ పౌర్ణమి సందర్భంగా ఖానాపూర్ ప్రాంతంలోని పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులచే ముందస్తు రాఖీపూర్ణిమ రక్షాబంధన్ కార్యక్రమాలు గురువారం నిర్వహించారు ఈ సందర్భంగా మండలంలోని మస్కాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పట్టణంలోని ప్రైవేట్ ధ్రువ పాఠశాలలో చిన్నారుల్లో సోదరత్వాన్ని పెంపొందించేందుకు రాఖీలు కట్టించి రక్షాబంధన్ కార్యక్రమం విశేషాలను చిన్నారులకు ఉపాధ్యాయులు వివరించారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు పేరెంట్స్ ధ్రువ ప్రిన్సిపాల్ ప్రశాంత్ కరస్పాండెంట్ ఆకుల విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## బాసర్ త్రిబుల్ ఐటీ స్పోర్ట్స్ కోటాలో మస్కాపూర్ పాఠశాల విద్యార్థి

ఖానాపూర్, ఆగస్టు 7(ప్రజాజ్యోతి) : చదువుల తల్లి బాసర పుణ్యక్షేత్రంలో నెలకొల్పిన త్రిబుల్ ఐటీ విద్యాసంస్థలో( క్రీడా) స్పోర్ట్స్ కోటా కింద ఖానాపూర్ మండలం మస్కాపూర్ పాఠశాల విద్యార్థి ముద్ర కోళ్ల శివ సాయి జాతీయస్థాయి వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారుడు సీటు సాధించారు గత సంవత్సరం జరిగిన రాష్ట్రస్థాయి ఎస్జిఫ్ స్కూల్ గేమ్ ఫెడరేషన్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో స్వర్ణ పథకం ఢిల్లీలో జరిగిన జాతీయస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో కూడా తెలంగాణ రాష్ట్రం తరపున పాల్గొన్నారు విద్యార్థి సంపాదించిన క్రీడా సర్టిఫికెట్ల ఆధారంగా త్రిబుల్ ఐటీ బాసర్ కి ఎంపికయ్యాడు. ఈ మేరకు మస్కాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి నరేందర్ రావు వ్యాయామ ఉపాధ్యా యులు షైక్ ఇమ్రాన్ పి డి తో పాటు ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు గురువారం పాఠశాలలో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో విద్యార్థికి అతని తల్లిదండ్రులకు సన్మానం చేసి విద్యతోపాటు క్రీడల్లో నైపుణ్యం ఉంటే సీట్లు సాధించగలరని నమ్మకాన్ని విద్యార్థి కల్పించారనిఅన్నారు. ఈయనను స్ఫూర్తిగా తీసుకొని చదువుతోపాటు ఆటపాటల్లో విద్యార్థులు ముందుండాలని ప్రధానోపాధ్యాయుడు నరేందర్ కోరారు.



# ఖానాపూర్‌లో అనుమతులేని ప్రైవేట్ ఆస్పత్రుల కలకలం





- **శంకర్ దాదా ఎంబిబిఎస్ పట్టాలతో నకిలీ డాక్టర్ల వైద్యం**
- **ఆస్పత్రులను సీజ్ చేసిన**
- **జిల్లా వైద్యాధికారి రాజేందర్**

ఖానాపూర్, ఆగస్టు 7(ప్రజాజ్యోతి) : సంపాదనే ధ్యేయంగా విద్య వైద్యాన్ని వ్యాపార కోణంలో నెలకొల్పి సొమ్ము చేసుకోవడం ఆనవాదిగా జరుగుతుంది ఈ క్రమంలో నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్ పట్టణంలో అనుమతులేని ఆసుపత్రుల కలకలం రేగింది శంకర్ దాదా ఎంబిబిఎస్ పట్టాలతో నక్లీ డాక్టర్లతో వైద్యం చేయించి రోగుల అనారోగ్యాలను ఆసరాగా తీసుకొని అడ్డు అదుపు లేకుండా వైద్యం చేయడం జరుగుతుందని ఈ మేరకు ఖానాపూర్ పట్టణంలో హంగు ఆర్భాటాలతో పుట్టగొడుగుల్ల ఆసుపత్రులు ఇటీవలే నెలకొల్పారు అయితే నిర్మల్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ రాజేందర్ నోడల్ అధికారిని డాక్టర్ సౌమ్య సిబ్బంది బృందంతో గురువారం ఆకస్మిక తనిఖీలు చేసి పట్టణంలోని విద్యానగర్ ప్రాంతంలో గల సూర్య హాస్పిటల్ గీత క్లినిక్లను తనిఖీల్లో భాగంగా సరైన ధ్రువపత్రాలు లేని డాక్టర్ల వైద్యంతో పాటు సరైన అనుమతి లేకపోవడంతో రెండు ఆసుపత్రులను సీజ్ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు అంగు ఆర్భాటాలు చూసి ఆస్పత్రిలో చికిత్సలు చేసుకోరాదని ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అందుతున్నాయని పట్టాలు గల డాక్టర్లతో పాటు నాణ్యమైన మందులు వైద్య చికిత్సలు నిర్వహిస్తున్నారని తెలిపారు ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులను వినియోగించుకొని ఖర్చులు లేకుండా వైద్య సేవలు పొందాలని కోరారు

### అనుమతులేని ఆస్పత్రి పట్టాలేని డాక్టర్లపై చర్యలు తీసుకుంటాం

ప్రజా ఆరోగ్యాలను ఆసరాగా తీసుకొని అనుమతి లేని ఆస్పత్రులను అందులో పని చేస్తున్న పట్టాలేని డాక్టర్ల పై చర్యలు తీసుకుంటామని వైద్యాధికారి డాక్టర్ రాజేందర్ నోడల్ అధికారి డాక్టర్ సౌమ్యలు తెలిపారు గురువారం తనిఖీ చేసిన ఆస్పత్రిలో దిక్సూచి బోర్డులో డాక్టర్ పేరు లేకపోవడం ప్రిస్క్రిప్షన్ లెటర్ పాడ్ పై సైతం పేరు లేకపోవడం ఆశ్చర్యకర%శీ% అన్నారు సంవత్సర కాలంగా అధునాతన వైద్యం పేరుతో ప్రజల్ని మోసం చేశారన్నారు ఈ మేరకు రెండు ఆసుపత్రులు సీజ్ చేసామని తెలిపారు.

# గోల్డెన్ జూబ్లీ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై అవగాహన

మంచిర్యాల, ఆగస్టు 7(ప్రజాజ్యోతి) : మంచిర్యాల గోల్డెన్ జూబ్లీ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బాలలకు క్యాన్సర్ పై గురువారం మంచిర్యాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న వ్యాధులలో బాలల క్యాన్సర్ ఒకటి.లయనిస్టిక్ ఇయర్ 2025-26లో ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్స్ ప్రపంచ వ్యాప్తంగా బాలల క్యాన్సర్ నివారణ కార్యక్రమాలను రూపొందించి అవగాహన కార్యక్రమాల ద్వారా మంచి ఫలితాలను రాబడుతూ, ఆరోగ్య ప్రపంచాన్ని చూడాలని ప్రయత్నం చేస్తున్నది. ఇందులో భాగంగా గోల్డెన్ జూబ్లీ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, తిలక్ నగర్ లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్ డాక్టర్ కె.రాకేశ్ రెడ్డి పాల్గొన్నారు . క్యాన్సర్ ఎందుకు వస్తుంది, దాని నివారణ, అందుకు తీసుకోవలసిన ఆహారం, జాగ్రతలు, మంచి అలవాట్లు గురించి డాక్టర్ తెలిపి బాలలందరు ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోల్డెన్ జూబ్లీ అధ్యక్షులు లయన్ కె. కిరణ్ కుమార్, లయన్ డాక్టర్ కె. సుగుణాకర్ రెడ్డి, లయన్ కె.రాకేష్ రెడ్డి,లయన్



మోదుంపురం వెంకటేశ్వర్, లయన్ డాక్టర్ జెట్టి లత, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మజీద్, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు రమా దేవి, తిలక్ నగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ రాకేశ్, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అరెకుల బీసీ బిడ్డలకు అవార్డు వస్తే అనిగి తొక్కడినికే పిర్యాదులు

### మాజీ ఎంపీటీసీ సరిత కిషోర్

సిర్పూర్ టౌన్, ఆగస్టు 7(ప్రజాజ్యోతి) : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండలం అరె కుల బీసీ బిడ్డకు అవార్డు వస్తే ఓర్చు కోలేక ఫిర్యాదులు చేస్తున్నారని మాజీ ఎంపీటీసీ సరిత కిషోర్ అన్నారు. గురువారం స్థానిక విశ్రాంతి భవనంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ గడచిన మూడు సంవత్సరాల కిందట అడవి. జంతువు సంరక్షణపై అవగాహనా కల్పించినం దుకు అటవి శాఖ అధికారులు అవార్డు తో పాటు 5000 రూపాయలు పారిశోకం ప్రకటించారు అటవీ శాఖ అధికారులు బీసీ లకు బహుమతిస్తే ఓర్చుకోక సిర్పూర్ మండలం కేంద్రానికి చెందిన మాజీ ఎంపిటిసి విక్రమ్, మాజీ సర్పంచ్ సయ్యద్ ఖిజార్ హుస్సేన్, మాజీ వార్డ్ సభ్యుడు ఇష్ఫాత్ హుసేన్ ఓర్చుకోలేక మండల అటవీశాఖ అధికా రులకు ఫిర్యాదు చేసిన సంగతి పత్రికలో సోషల్ మీడియాలో వచ్చిన సంగతి తెలిసిందే. విషయం తెలుసుకున్న ఆరెకుల సంఘం, బీసీ బిడ్డలు గురువారం స్థానిక విశ్రాంతి భవనంలో విలేకరుల సమావేశం



ఏర్పాటు చేసి ఖండించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ మా అరె కుల కుల బీసీ బిడ్డకు ప్రభుత్వ పరంగా అవార్డు, పారితోషకం వస్తే సంబంధించిన వ్యక్తులు కొం దరు ఈ అవార్డుకు ఏల్ములే కిషోర్ అనే వ్యక్తి ఏ విధంగా అర్హుడు అని లిఖితపూర్వకంగా అధికా రులకు ఫిర్యాదు చేయడం చాలా బాధాకరమైన విషయం ఒక అవార్డు వస్తేనే ప్రభుత్వ ధనం వృధా అయ్యిందని బీసీ వ్యక్తిని ఓర్వలేక ఫిర్యాదు చేస్తూ అధికారులపై ఒత్తిడి పెంచుతున్నారు. మేము ఒకటే ప్రశ్నిస్తున్నాం 10 సంవత్సరాల కాలంలో తమరు సర్పంచ్ గా ఉన్నారు ఎక్కడ ఎంత ప్రభుత్వ ధనాన్ని వృధా చేయకుండా కాపాడారు. సిర్పూర్ మండల కేంద్రంలో బస్టాండ్ నిర్మించారా. బస్టాండ్ ప్రాంతంలో మూత్రశాలలు టాయిలెట్ రూములు నిర్మించారా మరియు ప్రభుత్వ ధానని ఎక్కడ ఎప్పుడు ఎంత కాపాడారో తెలుపాలని ప్రశ్నిస్తున్నాం. ఇది మీరు నిర్మించినట్లు ఉంటే బహిరంగ చర్చకు సిద్ధమా అని అడుగుతున్నాం . ఆరె కుల బీసీ బిడ్డలపై లేనిపోని అబండాలు మోపి అధికారులను తప్పుదోవ పట్టించి ఆరే కుల బీసీ బిడ్డలను అంగదొక్కలని మీరు ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ మీరు ఏం చేస్తున్నారో మీపై సిర్పూర్ టీ మండల ప్రజలకు పూర్తిగా అవగా హనా కలిగి ఉన్నారు.ఇక ముందు మా అరె కులస్తులు బీసీ బిడ్డలపై లేనిపోని ఆరోపణలు చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదు. మేము అందరం ఏకంగా ఉండి పోరాడుతామని అన్నారు. అరె సంఘ అధ్యక్షులు చన్కపూర్ శంకర్.ఉప అధ్యక్షులు బొట్టు పల్లి మోహన్ ఏలూములే కిషోర్. చౌదరి నానాజీ. చౌదరి ప్రభాకర్ కీర్మారె శ్యామ్ రావు.దండ్రే దివాకర్. లాలాజీ. అశోక్ ఆర్య. ఏలూములే నాదజీ. జాబోర్ మరుతి కీర్మారె తరుణ్ బోర్కుట్ రాజేందర్. పాల్ దేవేందర్. పాల్ రోషన్ జడే కిషన్ అల్లగాంకార్ రావుజీ పాల్గొన్నారు.

# ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

***29, 30వ తేదీల్లో రాజ్‌గోండ్ సేవసమితి ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు***
***రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు సోయం***
***అదిలాబాద్ జిల్లా మండలాల అధ్యక్ష కార్యదర్శులకు ప్రత్యేక సమావేశం***

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 7(ప్రజాజ్యోతి) :** ఈ నెల 9న జరిగే ప్రపంచ ఆది వాసి దినోత్సవాన్ని ప్రతి ఒక్క రూ పాల్గొని విజయవంతం చే యాలని రాజ్ గోండ్ సేవా సమి తి రాష్ట్ర అధ్యక్షుడు సోయం బాపూరావు పిలుపునిచ్చారు. ఆదిలాబాద్ జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన రాజ్ గోం డ్ సేవా సమితి అధ్యక్ష, కార్య దర్శులతో గురువారం ఆదిలా బాద్ జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో మాజీ ఎంపీ, గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్య క్షులు సోయం బాపూరావు జిల్లాలోని ఆయా మండల అ ధ్యక్ష కార్యదర్శులతో నిర్వ హిం చిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివాసుల సమస్యలను పరిష్కరించడాని కి , వారి అభివృద్ధికి తోడ్పాటు అందించేందుకు తాను రాజ్ గోండ్ సేవ సమితిలో చేరానని, ప్రభుత్వానికి ఉమ్మడి జిల్లా లో ఆదివాసుల సమస్యలు అన్ని టిని తాను వివరించానని, రా బోయే రోజుల్లో ప్రతి ఆదివాసీ గూడెంలకు రోడ్లు, ఇందిరమ్మ ఇళ్లు వస్తాయని హామీ ఇచ్చా రు. తాను తన జాతి ఉపయో గం కోసమే పని చేస్తానని, తన కు ఏ పదవి లేనప్పటికీ బోథ్ నియోజవర్గంలో పేదలకు ఇం దిరమ్మ ఇళ్లు, పొలంబాట లో రైతులకు ఉపయోగంగా గ్రావె ల్ రోడ్లను మంజూరు చేయిం చానన్నారు. బీజేపీ ప్రభుత్వం మణిపూర్ రాష్టంలో ఆదివాసు లపై దౌర్జన్యాలు చేస్తుందని దీ నికి రాబోయే రోజుల్లో ఆదివా సులే గుణపాఠం చెబుతార న్నారు. బీజేపీ కేంద్ర సర్కార్ అ మాయక ఆదివాసీ జనాన్ని ఓటు బ్యాంకు గా ఉపయోగిం చుకుంటూ అభివృద్ధికి ఆమ డ దూరంలో ఉంచుతుందన్నా రు. మిగితా ఆదివాసీ సంఘా ల లాగ రాజ్ గోండ్ సేవా సమి తి అల్లర్లు సృష్టించేది కాదని, డబ్బులు వసూలు చేసేది కాద న్నారు. ఆదివాసులకు అన్యా యంగా ఉన్న జిఓ 49ని నిలి పేందుకు తాను, రాష్ట్రపతి ముర్ము, గవర్నర్, ఆయా కేంద్ర రాష్ట్ర మంత్రులకు వినతి పత్రా లను అందజేశానని గుర్తు చేశా రు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఆదివాసీ ప్రజలకు



ఉపయో గపడే 11అంశాలను చర్చించా మన్నారు. దాంట్లో ఐటిడిఏ లో ప్రత్యేకంగా ఆదివాసీలకు ఉ ద్యాగాలు కల్పించాలని, అట వీ ప్రాంతంలో ఉండే ఆదివాసీ గూడాల్లో మెరుగైన రోడ్లు, వి ద్యుత్ సదుపాయాలు కల్పిం చాలని, అలాగే అటవీ భూము ల్లో అభివృద్ధి పేరుతో అటవీ శాఖ దౌర్జన్యాలు ఆపాలని, ఉ మ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న 130 రాయి సెంటర్ లకు నూ తన పక్కాభవన నిర్మాణాలకు గాను ఒక్కో దానికి 15లక్షల చొప్పున నిధులు, గిరి పథకం పకడ్బందీగా అమలు, పెర్సపే న్ ఆలయ అభివృద్ధి లాంటి విషయాలు చర్చించామని, ముఖ్యమంతి రేవంత్ రెడ్డి సా నుకూలంగా స్పందించి త్వర లోనే అమలు చేసే దిశగా చర్య లు తీసుకుంటామని హామీ ఇ చ్చారన్నారు. వచ్చే 9 న కొమ రంభీం ఆసిఫాబాద్ జిల్లా కేం ద్రములో రాజ్ గోండ్ సేవా స మితి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ సభ నిర్వహించడం జరుగు తుందని, దీనికి ప్రతి ఒక్క ఆది వాసీ బిడ్డ హాజరై జయప్రదం చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అధ్య క్షులు పంద్రం శంకర్, రాష్ట్ర ఉ పాధ్యక్షులు సెద్మకి ఆనంద్ రావు, ఉపాధ్యక్షులు ఉయక లక్ష్మన్, డివిజన్ అధ్యక్షులు దు ర్వ విశ్వేశ్వర్ రావ్, మాన్కాపూ ర్ సార్మేడి జైరాం ,పట్నాపూర్ సార్మేడి ఆడేం భీంరావ్, లఖం పూర్ సార్మేడి ఆత్రం గంగారాం, గుడిహత్నూర్ రాజ్ గోండ్ సేవా సమితి అధ్యక్షులు కోవా భగ వాన్, జాలీమ్, సోనాల అధ్య క్షులు మెస్రం భూమన్న, తోడ షం గోపాల్, ఆత్రం నగేష్, ఆ యా మండలాల కమిటీ అధ్య క్షులు పాల్గొన్నారు.

---

# ఫలించిన నేతల కృషి

- **సొనాల మండల కేంద్రంలో రోడ్డుకు టెండర్లు**
- **6 నెలల్లో పూర్తి కానున్న రోడ్లు**

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 7(ప్రజాజ్యోతి) :** ఆదిలాబాద్ జిల్లా సొనాల గ్రామస్తుల కల నెరవేరింది. కొత్తగా ఏర్పడిన మండల కేంద్రంలో రోడ్డు నిర్మాణానికి ఆర్ అండ్ బి శాఖ టెండర్లు పిలి చింది. ఈనెల 11న టెండర్ల ప్రక్రియ ముగియ నుంది. త్వరలోనే రోడ్డు పనులు ప్రా రంభం కాను న్నాయి. రోడ్డు నిర్మాణం కోసం రూ. 93, 57, 575 లక్షలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ రోడ్డును ఆరు నెలల్లో పూర్తి చేయనున్నారు. సొనాల గ్రామానికి చెందిన ఏఐసిసి విచార్ విభాగ్ తెలం గాణ కోఆర్డినేటర్ తుల అరుణ్ కుమార్ ప్రత్యేక చొరవతో రోడ్డు పనులకు మోక్షం లభించింది. ఈ ఏడాది మార్చ్ మూడవ తే దీన సొనాల రోడ్డు నిర్మించాలని రోడ్డు భవనాలశాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి విన్నవించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో తుల అరుణ్ కుమార్ కు సాన్నిహిత్యం ఉం డటంతో రోడ్డు పనుల నిర్మాణా నికి అడుగులు పడ్డాయి. ఈ మేరకు గురువారం సీఈ (చీఫ్ ఇంజనీర్) మోహన్ నాయక్ తో తుల అరుణ్ భేటి అయ్యా రు.త్వరలో టెండర్లు ముగిసిన తర్వాత రోడ్డు పనులు ప్రారం భమయ్యే అవకాశం ఉందని మోహన్ నాయక్ తెలిపిట్లు అ రుణ్ కుమార్



పేర్కొన్నారు. రోడ్డుకు నిధులు మంజూరుకు స హక రించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నియోజ కవర్గ కాం గ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆడే గజేంద ర్, మాజీ ఎంపీ సోయం బాపూ రావు లకు ఆయన ధన్యవాదా లు తెలిపారు.

# జోరుగా జీరో ఇసుక దందా..



- **ఆలస్యంగా వెలుగుచూసిన కాంట్రాక్టర్ల నిర్వాకం**
- **మంత్రి మాటలు భేఖాతరు చేస్తూ సొమ్ము చేసుకుంటున్న వైనం**

**చెన్నూరు, ఆగస్టు 7(ప్రజాజ్యోతి) :** మంత్రి ఆదేశాలను బేఖాతరు చేస్తూ ఏకంగా జీరో ఇసుక దందా నిర్వహిస్తున్న కాంట్రాక్టర్ల నిర్వాకం ఆలస్యంగా వెలుగుచూసింది. ఇటీవల నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సరైన ధ్రువీకరణ పత్రాలు లేని అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక టిప్పర్లను పోలీసులు పట్టుకోగా, దొడ్డి దారిన ఇసుక క్వారీ నిర్వాహకులు చేస్తున్న అక్రమ ఇసుక రవాణా వ్యవహారం బట్టబయలైంది. చెన్నూరు నియోజకవర్గ పరిధిలో అక్రమ ఇసుక, మట్టి రవాణాకు తావు లేదని మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పేర్కొంటూనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినప్పటికీ, అధికారుల కళ్ళు గప్పి కోటపల్లి మండలంలోని ఎర్రాయిపేట గ్రామంలో నిర్వహిస్తున్న ఇసుక క్వారీ కాంట్రాక్టర్లు మాత్రం మంత్రి ఆదేశాలను బేఖాతరు చేస్తూ రాత్రివేళ జోరుగా అక్రమ ఇసుక రవాణా నిర్వహిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మంత్రి ముఖ్య అనుచరుడైన కోటపల్లి మండలం కొల్లూరు గ్రామ మాజీ సర్పంచ్ మంత్రి పేరు చెప్తూ ఇసుక కాంట్రాక్టర్లను, టీఎస్ఎండీసీ సిబ్బందికి మామూళ్ళ ఆశ చూపి రాత్రివేళ తన స్వంత లారీల్లో భారీగా అక్రమ ఇసుక రవాణా నిర్వహిస్తూ లక్షలాది రూపాయల ప్రభుత్వ ఆధాయానికి గండి కొడుతూ సొమ్ము చేసుకుంటున్నట్లు సమాచారం. క్వారీ ఆవరణలో సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ రాత్రి వేళల్లో ఇసుక క్వారీల నుండి అక్రమంగా ఇసుక తరలిస్తుండడం వెనక ఓ కీలక అధికారి హస్తం సైతం ఉన్నదని, చెన్నూర్ నియోజకవర్గంలో అక్రమాలకు తావివ్వబోమని మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పలుమార్లు పేర్కొన్నప్పటికీ ఆయన కళ్ళుగప్పి అక్రమార్కులకు అధికారులే కొమ్ము కాస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సంబంధిత అధికారులు మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదేశాలను భేఖాతరు చేయడం సమంజసం కాదని, ఇప్పటికైనా ఆయన మాటలకు కనీస గౌరవం ఇచ్చి ఇసుక క్వారీల్లో జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని స్థానికులు కోరుతున్నారు.

# పసిపిల్లలకు తల్లిపాలు ఆవశ్యకం

*పంచాయతీ కార్యదర్శి ప్రమీల*



**ఉట్నూర్, ఆగస్టు 7(ప్రజాజ్యోతి) :** తల్లి పాలు పసి పిల్లలకు అవ శ్యకమని లాంటిదని, ప్రసవం అయిన వెంటనే పిల్లలకు ము ర్రుపాలు సాగించాలని శంకర్ గూడ పంచాయతీ కార్యదర్శి ప్రమీల అన్నారు అన్నారు. గు రువారం తల్లిపాల వారోత్స వాల ముగింపు సందర్భంగా స మగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ పరి ధిలోని ఇంద్రవెల్లి మండలం శం కర్ గూడ గ్రామంలో తల్లిపాల ఆవశ్యకత, ప్రయోజనాలపై సి డి టి ఓ మాస ఉమాదేవి, సూ పర్ వైజర్ రేవతి, అంగన్వాడి టీచర్ కుసి వర్త లతో కలిసి గ ర్భిణులు, బాలింతలకు అవగా హన కల్పించారు. పసిపిల్లలకు తల్లి పాలు ఎంతో శ్రేయస్కర మని, తల్లిపాల కారణంగా పి ల్లలలో రోగ నిరోధక శక్తి పెం పొందుతుందని, 6 నెలల వర కు తల్లిపాలు ఇవ్వాలని తెలి పారు. పిల్లల ఆరోగ్యంపై తల్లిపాల ప్రభావం అధికంగా ఉం టుందని, పాలు ఎక్కువగా ఉత్పత్తి కావాలంటే ప్రత్యేకమైన పౌష్టికాహారం తీసుకో వాలని, పిల్లలకు పాలు పట్టే విధానా లపై వివరించారు. చిన్నపిల్లల ఆరోగ్యం విషయంలో తల్లితం డ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాల ని, ఇండ్లు, పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పిల్లలకు ఆహారం ఇచ్చే సమయంలో శుభ్రత పాటించాలని తెలిపారు. పిల్లలు, బాలింత లు, గర్భిణులు ప్రతిరోజు అం గన్వాడీ కేంద్రంలో అందించే పౌ ష్టికాహారాన్ని తప్పనిసరిగా తీ సుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచ ర్లు సింధుబాయి, భూలక్ష్మి, ఆ శా కార్యకర్త గాయబాయి, బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీని కలసిన ఆదిలాబాద్ ఎం.పీ జి నగేష్



**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 7(ప్రజాజ్యోతి) :** జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ని ఆదిలా బాద్ ఎంపీ గోడం నగేష్ గురు వారం మర్యాద పూర్వకంగా కలిశారు. తెలంగాణలోని నేత కార్మికులు నేసిన వస్త్రాలు ధోవతి, రుమాలు ప్రధాన మంత్రి కి ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యు లు గోడం నగేష్ బహూకరించారు. ఈ సందర్భంగా ప్రధానిని నీ యోజకవర్గంలోని పలు అభివృద్ధి పనుల గురించి ప్రస్తావిం చారు. ప్రధాని సావధానంగా విన్నారు.

# మేరీమాత ఇంగ్లీష్ మీడియం ప్రాథమిక పాఠశాలను ప్రారంభించిన డా.పాల్వాయి హరీష్ బాబు

**బెజ్జూర్, ఆగస్టు 7(ప్రజాజ్యోతి) :** మండలంలోని బొగుడగూడ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మేరీమాత ఇంగ్లీష్ మీడియం ప్రాథమిక పాఠశాలను ప్రారంభించిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వా యి హరీష్ బాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రైస్తవ మిషనరీలు మారుమూల ప్రాంతాలలో విద్యాభివృద్ధికి తోడ్పడడం సంతోషకరమైన విషయవ ఎని తెలిపారు. ఈ పాఠశాల మూడు పువ్వులు ఆరుకాయలుగా అభివృద్ధి చెంది హైస్కూల్‌గా అవతరించాలని అభిలషించారు. ఈ కార్యక్ర మంలో పలువురు పాల్గొన్నారు.



# ఇంకెన్నాళ్లు ఈ గోసలు

## మారవ వాంకిడి వారసంతలో



# నెలకొన్న సమస్యలు

- దబ్బులు వసూలు చేసి రశీదు ఇవ్వని గుత్తేదారులు
- వర్షాలు వచ్చినప్పుడల్లా బురదమయంగా సంత
- పట్టించుకోని అధికారులు

**ఆసిఫాబాద్, ఆగస్టు 7(ప్రజాజ్యోతి) :** చెబుతూ పోతే తీరునా, రాస్తూ పోతే మారున,ఎన్నడూ తీరునూ ఈ వాంకిడి వారసంతలోని కూరుకుపోయిన సమస్యలు ఎవరు తీర్చును ఈ సమస్యలు.. ఈ కనీస సమస్యలు ఈ జన్మలో నైనా పరిష్కారం అయ్యేనా! కోపం, కక్ష,రాగద్వేశం ఉంటే ఒకేసారి చంపేయండి. బతుకు కోసం బతుకు తున్న పేదలైనా మమ్మల్ని ఎందుకిలా సమస్యలు పరిష్కరిం చకుండా కాలయాపన చేస్తున్నారు. ఇది బ్రహ్మ రాసిన తల రాత నా..లేదా వాంకిడి వారసంతనే..ఒక తీరని సమస్యల వలయమా? కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలో ప్రతి గురువారం కొనసాగు తున్న వార సంతా అద్వాన్నంగా తయారైందని వ్యాపారస్తులు, వినియో గదాలు, మండల ప్రజలు వాపోతున్నారు. ఈ సందర్భంగా ప్రజలు, వ్యాపారస్తులు మాట్లాడుతూ, అధికా రులకు పలుమార్లు విన్నవించిన ఫలితం లేదని ఆరోపించారు. వర్షాలు వచ్చినప్పుడల్లా బురదమయంగా వారపు సంత ఉండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంట మని వాపోతున్నారు. సౌకర్యాలు కల్పించాలని కోరుతు న్నారు.

### డబ్బులు వసూలు చేసి తిరిగి రశీదు ఇవ్వని గుత్తేదారులు

ప్రతి గురువారం వాంకిడి వారసంతలో గుత్తేదారు షెడ్డుకు రూ.60 వసూలు చేస్తున్న తిరిగి రశీదు ఇవ్వడం లేదని వ్యాపారస్తులు ఆరోపిస్తున్నారు. గతంలో సైతం ఈ ఆరోపణలు లేకపోలేదు. అడపాదడపా ఎవరైనా తనిఖీ చేస్తున్నట్లు తెలిస్తే గుత్తేదారు జాగ్రత్త పడి అప్పటి ఆ రోజుకి మాత్రమే ఇస్తారన్నారు. లేదంటే తిరిగి రశీదు ఇవ్వరని ఆరోపించారు. రూ 60లో పది తక్కువైనా తరాజులు లాగేసు కుంటారని వాపోయారు. ఈ బాధను ఎవరికి చెప్పుకున్న తీరని సమస్యగా తమను వెంటాడు తుందని తెలిపారు. వ్యాపారం పెట్టుకుని గిరాకీ వచ్చిన రాకున్నా చిన్నపాటి వ్యాపారులను కనిక రించకుండా ఆగనివ్వకుండా వసూలు చేస్తారని ఆరోపించారు. వాంకిడి వారసంత అనేది మండల కేంద్రంలో ప్రతి గురువారం జరిగే వారపు సంత. ఇది కాలంగా కొనసాగుతోంది, కొన్ని సమస్యలను ఏండ్లుగా ఎదుర్కొంటుంది. ముఖ్యంగా, సౌకర్యాలు లేక వ్యాపారులు, వినియోగదారులు ఇబ్బంది పడుతున్నారు. వారసంతలో మౌలిక సదుపాయాలు లేకపోవడంతో వ్యాపారులు, వినియో గదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. కనీసం సంతల్లో వ్యాపారులు కూర్చోడానికి గద్దెలు లేకపోవ డంతో నేలపైనే కూర్చొని విక్రయాలు జరుపుతున్నారు. వర్షం కురిసిన రోజు బురదలోనే వ్యాపారం అని చెబుతున్నారు. గద్దెలు, షెడ్లు ఏర్పాటు చేయకపోవడంతో బురదలోనే కూర్చో వాల్సిన పరిస్థితులు ఉన్నాయన్నారు. సామాగ్రి వర్షానికి తడిచి ఇతర సామగ్రి పూర్తిగా చెడిపోతోందని వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. కనీసం సంతలో వ్యాపారులు కూర్చోడానికి గద్దెలు లేవని ఇసుక లాంటి మొరం వేయించాలని కోరుతున్నారు. అప్పటి మట్టుకె వేసి చేతులు దులుపుతున్నారని వాపోతున్నారు.

### పట్టించుకోని అధికారులు

ఏండ్లుగా వాంకిడి వారసంత కొనసాగుతున్న ప్రజలకు,వ్యాపారస్తులకు సౌకర్యాలు కల్పించాలని ప్రజలు, వ్యాపారస్తులు కోరుతున్నారు.వాంకిడి వారసంత ప్రతిసారి సమస్యలకు అద్దం పడుతోందని వాపోతున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో అవస్థలు తప్పడంలేదంటున్నారు. వాంకిడి మండల వారసంతలో అనేక సమస్యలు నెలకొన్నాయని తీర్చాలని వ్యాపారులు, వినియోగదారులు అధికారులను వేడుకుంటున్నారు.

### ఇవనై కల్పించండి సారు

వాంకిడి సంతల్లో వ్యాపారులు కూర్చోడానికి కనీసం గద్దెలు ఏర్పాటు చేయాలని వ్యాపారస్తులు అంటున్నారు.వర్షాలు వచ్చినప్పుడు నేలపైనే కూర్చొని బురదలో విక్రయాలు జరుపుతున్నామని పేర్కొంటున్నారు. గద్దెలు, షెడ్లు ఏర్పాటు చేయకపోవడంతో బురదలోనే కూర్చొని వ్యాపారం తడుస్తూ వ్యాపారం చేయాల్సిన పరిస్థితులు గుండెల్లో బరువై బతుకులు భారం అవుతున్నాయని అంటున్నారు.వారసంత ద్వారా లక్షల ఆదాయం సమకూరుతోందని, జిల్లాలో పెద్దమొత్తంలో వారసంతలు కొనసాగుతున్నాయి. సంతల రూపేనా ఒక్కో ప్రాంతంలో సుమారు రూ.10 లక్షల వరకు ఆదాయం వస్తోనట్లు సమాచారం. సౌకర్యాల ఏర్పాటులో మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్నారు. సదుపాయాలు కల్పించడం లేదని వ్యాపారులు గుండెలు బాదుకుంటున్నా తీరని సమస్యలు. ఇకనైనా అధికారులు స్పందించి సౌకర్యాలు కల్పించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

### ఇంకెన్నాళ్లు ఈ గోసలు సంతలో కనీస సౌకర్యాలు, సదుపాయాలు కల్పించాలి



ఇంకెన్నాళ్లు ఈ గోసలు వాంకిడి మండల సంతలో సదుపాయాలు లేక వ్యాపారులు, వినియోగ దారులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నా..అధికారులు ఎందుకు పట్టించుకోకుండా వదిలేస్తున్నారని కొలం సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆత్రం జలపతి రావు అన్నారు.ఏండ్లుగా ప్రభుత్వాలు మారిన కొందరు ప్రజలు అంతరించి పోతున్న వాంకిడి వారసంత సమస్యలు మాత్రం మారవని పేర్కొన్నారు. వర్షా కాలంలో చిన్నపాటి వర్షానికి సైతం విపరీతమైన బురదై తీవ్రస్థాయిలో సంతలో బురద ఏర్పడి సరకులు, కూరగాయాలు కొనలేని పరిస్థితి ఉంది.అడుగుపెట్టి అడుగు వేయలేని పరిస్థితి నెలకొందనని తెలిపారు. షెడ్లు లేనికారణంగా వర్షం వచ్చినప్పుడల్లా ప్రజలు తడుస్తూ ఇళ్లకు వెళ్లాల్సి వస్తుందన్నారు. ఇకనైనా దయచేసి ప్రజల,వ్యాపారస్తుల గోసలు చూసైనా ఉన్నతాధికారులు వారసంతలో కనీస సదుపాయాలు తక్షణమే కల్పించాడానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు.

**ఆత్రం జలపతి రావు, కొలం సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు**

### వర్షాలు వస్తే...?



వాంకిడిలో వర్షాకాలంలో వారసంతకు వెళ్లాలంటేనే నరాకయప్రాయంగా చిరాకుగా ఉంటోందని మండల ప్రజలు చెబుతున్నారు. దారి మొదలు కొని, సంతలో స్థలం, కూరగాయలు సైతం నేలపై బురదలో దర్శనం ఇస్తాయని మండి పడుతున్నారు. సంతలో వ్యాపారులకు కనీసం ఏమి లేకపోయిన షెడ్లు ఏర్పాటు చేయాలని వ్యాపారస్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కర్రలకు కవర్లు కట్టి వ్యాపారాలు జరుపు కుంటున్నమంటున్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు నిత్యావసర సరకులు, కూరగాయాలు కొనుగోలు చేయడానికి ప్రతి గురువారం వారసంతకు వస్తుంటారు,పోతుంటారు. వర్షాకాలంలో చిన్నపాటి వర్షానికి సైతం బురదకావడంతో నిత్యవసర సరుకులు, కూరగాయాలు కొనుగోలు చేసేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందలు పడాల్సి వస్తోంది. సంతలో షెడ్లు లేకపోవడంతో వర్షాకాలంలో వ్యాపారులు, ప్రజలు తడుస్తూ క్రయవిక్రయాలు చేయాల్సి కఠిన దుస్థితి వస్తుంది. ప్రతి సంవత్సరం సంతవేలం పాటలో ఆదాయం వస్తున్నా వారసంతలో ఎలాంటి సదుపాయాలు కల్పించక పోవడంపై వ్యాపారులు, వినియోగదారులు అసంతృప్తికి గురవుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి వారసంతలో షెడ్లు, సీసీరోడ్లు నిర్మించి సదుపాయాలు కాల్పించాలని వ్యాపారులు, వినియోగదారులు కోరుతున్నారు.







# మద్దిమాడలో జన్ సురక్ష యోజన శిబిరం

## మహిళలకు సామాజిక భద్రత పథకాలపై అవగాహన



**కాసిపేట, ఆగస్టు 7(ప్రజాజ్యోతి) :** జన్ సురక్ష యోజన సామాజిక భద్రత పథకం అని యూనియన్ బ్యాంక్ కరీంనగర్ బ్రాంచ్ ఆర్వో ఏజీఎం సురేష్ దేవాపూర్ బ్రాంచ్ బ్యాంక్ మేనేజర్ దిలీప్ కావ్లే అన్నారు గురువారం కాసిపేట మండలంలోని మద్దిమడ గ్రామంలో కాసిపేట ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో జన్ సురక్ష యోజన శిబిరం ఏర్పాటు చేసి మహిళలకు ఆర్థిక భద్రత ను ఉద్దేశించి అవగాహన కల్పించారు ఈ పథకం కింద, ప్రమాదవశాత్తు మరణం లేదా వైకల్యం సంభవించినప్పుడు ఆర్థిక సహాయం అందించబడుతుంది అని జన్ సురక్ష యోజన కార్యక్రమం కింద, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన అనే రెండు ప్రధాన పథకాలు ఉన్నాయి. అని తెలిపారు ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన ఈ పథకం కింద, ప్రమాదవశాత్తు మరణం లేదా శాశ్వత వైకల్యం సంభవించినప్పుడు 2 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించబడుతుంది అన్నారు వార్షిక ప్రీమియం 12 మాత్రమే. ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ఈ పథకం కింద, సహజ మరణం లేదా ప్రమాదవశాత్తు మరణం సంభవించినప్పుడు 2 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించబడుతుంది అని తెలిపారు. వార్షిక ప్రీమియం 436 మాత్రమే. మీరు ఈ పథకాలలో ఏదైనా ఒకదానిలో చేరడానికి మీ సమీపంలోని బ్యాంకు లేదా బీమా సంస్థను సంప్రదించవచ్చు అని సూచించారు. ఆన్‌లైన్‌లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చు అని పలు పథకాలపై అవగాహన కల్పించారు సైబర్ మోసాల గురించి 1930 నెంబర్ను సంప్రదించాలని తెలియజేశారు మహిళలకు సంబంధిత బుక్లెట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం సి ఎఫ్ ఎల్ లు ఎస్. రాహుల్ పి. రాజ్ కుమార్ బి. తిరుపతి మహిళా సంఘాల మహిళలు స్థానికులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన అధికారులు




**ఖానాపూర్ రూరల్, ఆగస్టు 7(ప్రజాజ్యోతి) :** బడుగు బలహీన వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో నిర్మిస్తున్న వాటిని మండల స్థాయి స్పెషల్ ఆఫీసర్ జిల్లా సిపిఓ జీవరత్నం ఖానాపూర్ మండలంలోని సుర్జాపూర్ గ్రామంలో గురువారం పరిశీలించారు నిర్మాణాల్లో జాప్యం కలగకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఎలాంటి సమస్యలున్న సంబంధిత అధికారులను సంప్రదించాలని మండల అభివృద్ధి అధికారి రమాకాంత్ తెలిపారు నాణ్యత లోపం లేకుండా లబ్ధిదారులు పరిశీలించుకోవాలని ఎంపీవో రత్నాకర్ రావు అన్నారు విడతలు విడతలుగా డబ్బులుమంజూరు అవుతున్న దృశ్య ఆ స్థాయిలో పూర్తిచేసి డబ్బులు పొందాలని స్పెషల్ అధికారి జీవరత్నం అన్నారు.

# నులి పురుగుల నివారణకు ఆల్బెండజాల్ మాత్రలు వాడాలి




**జన్నారం, ఆగస్టు 7(ప్రజాజ్యోతి):** ఆగస్టు 11న జాతీయ నులి పురుగుల దినోత్సవ సందర్భంగా మండలంలోని తపాలకు జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కుమార్శ్రీ ఆధ్వర్యంలో గురువారం నులిపురుగుల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉమాశ్రీ మాట్లాడుతూ బహిరంగ మలవిసర్జన, పాద రక్షలు లేకుండా ఆడడం,మురికి చేతులతో భోజనం చేయడం వలన నులి పురుగులు శరీరంలోని ప్రవేశిస్తాయని ,కావున నులి పురుగులను నివారించాలంటే ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు.ఆగస్టు 11 జాతీయ నులిపురుగుల దినోత్సవ సందర్భంగా ఒకటవ సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయసుగల పిల్లలందరూ ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని, ఈ మాత్రలు పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాల్లో అందుబాటులో ఉంటాయని దీనిని కావున సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం గ్రామం లోని సాంఘిక సంక్షేమ వసతి గృహమును సందర్శించి విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పట్ల తగు సూచనలు చేశారు. వైద్య సిబ్బంది జంగమ్మ సందీప్ కమలాకర్ ఆశా కార్యకర్త లలిత ఉపాధ్యాయులు మురళీధర్, దుంపల తిరుపతి, తుంగూరి గోపాల్ పాల్గొన్నారు.

# తాగుడుకు బానిసై ఉరి వేసుకుని మృతి చెందిన శంకర్

### సిర్పూర్ (టి) ఎస్ ఐ కమలాకర్

**సిర్పూర్ టౌన్, ఆగస్టు 7(ప్రజాజ్యోతి) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రానికి చెందిన పందిర్ల శంకర్ తాగుడుకు బానిసై ఇంటి ఆవరణలోని రేకుల షెడ్ కింద ఉరివేసుకొని మృతి చెందిన ఘటన సిర్పూర్ లో చోటు చేసుకుంది కుటుంబ సభ్యుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిర్పూర్ (టి) ఎస్.ఐ కమలాకర్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన పందిర్ల శంకర్ 45 సం"గత రెండు సంవత్సరాల నుండి తాగుడుకు బానిసై ప్రతి రోజు మద్యం సేవించి పిచ్చి పిచ్చిగా ప్రవర్తించేవాడని గత నాలుగు నెలల నుండి ఎలాంటి పని చేయకుండా జులై గా తిరుగుతూ ఇంట్లోని వస్తువులు అమ్ముకొని త్రాగేవాడని అన్నారు. తేదీ: 06-08- 2025 రోజున రాత్రి 8 గంటల ప్రాంతంలో అతిగా మద్యం సేవించి ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులతో గొడవ చేసి భార్య, పిల్లలు ఉన్న గదికి తలుపులు పెట్టి అందాజ 9:15 నిమిషాల సమయంలో గదిలో ఉన్న మనుమడు,మనుమరా లు అరుస్తూన్న క్రమంలో తలుపులు తీసి చూడగా శంకర్ ఇంటి ముందున్న ఆవరణలోని రేకుల షెడ్ కింద ఉరివేసుకొని చనిపోయి ఉన్నాడు. ఇతని మృతి పై కుటుంబ సభ్యులకు ఎలాంటి అనుమానం లేదని అన్నారని ఎస్సై కమలాకర్ తెలిపారు. మద్యానికి బానిసై డబ్బులు లేక పని చేయకనే మనస్తాపం చెంది ఉరివేసుకొని మృతి చెందాడని అన్నారు. మృతి చెందిన పందిళ్ళ శంకర్ కు భార్య, కొడుకు కుమారుడు ఉన్నారని అన్నారు. పంచనామ నిర్వహించిన అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై కమలాకర్ అన్నారు.

# శివాజీ నగర్ అంగన్వాడీలో తల్లిపాల వారోత్సవాలు



**ఖానాపూర్, ఆగస్టు 7(ప్రజాజ్యోతి) :** సమగ్ర శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఖానాపూర్ పట్టణంలోని శివాజీ నగర్ అంగన్వాడి కేంద్రంలో గురువారం సూపర్వైజర్ శ్యామల ఆధ్వర్యంలో వారోత్సవాలు నిర్వహించారు ఈ సందర్భంగా తల్లిపాల శ్రేష్ఠత తో పాటు పౌష్టిక ఆహారాన్ని పిల్లలతో పాటు బాలింతలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో గర్భిణీలకు శ్రీమంతంతోపాటు పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అంగన్వాడీ ఉపాధ్యాయిని కారింగుల విజయ తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయా బాలింతలు గర్భిణీ స్త్రీలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన నలుగురిపై కేసు నమోదు: సిఐ

**ఆసిఫాబాద్, ఆగస్టు 7(ప్రజాజ్యోతి) :** గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల సీఐ సత్యనారాయణ, ఎస్సై ప్రశాంత్ పేర్కొన్నారు. ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు గురువారం సాయంత్రం వాంకిడి మండలం ఖమాన గ్రామంలో పోలీస్ నాకాబంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో పలు ప్రాంతాలలో 25మంది పోలీస్ సిబ్బందితో తనిఖీలు నిర్వహించారు. సరైన ధ్రువ పత్రాలు లేని 25 ద్విచక్ర వాహనాలకు జరిమాన విధించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన నలుగురిపై కేసు నమోదు చేశామని తెలిపారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.



# సిర్పూర్(టి) ఐకెపి కార్యాలయంలో తల్లిపాలవారోత్సవాలు



**సిర్పూర్ టౌన్, ఆగస్టు 7(ప్రజాజ్యోతి) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలోని ఐకెపి కార్యాల యంలో అంగన్వాడి సూపర్వైజర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమా నికి తాసిల్దార్ రహీముద్దీన్, ఎంపీడీఓ సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని ఏపిఎం మహేష్, సూపర్వై జర్ పద్మలతో కలిసి తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించి ఈ సందర్భంగా తాసిల్దార్ రహీముద్దీన్, ఎంపీడీవో పి సత్యనా రాయణ, ఏపీఎం మహేష్, సూపర్వైజర్ పద్మ మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు శ్రేష్టమని అన్నారు. పుట్టిన బిడ్డకు 6 నెలల వరకు తల్లిపాలనే పట్టించా లన్నారు. బిడ్డ పుట్టిన తర్వాత మొదటగా వచ్చేవి ముర్రుపాలని, వాటిలో పోషక పదార్థాలు పుష్కలంగా ఉంటాయ న్నారు. ప్రతి బిడ్డకు ఆరు నెలల వరకు ముర్రుపాలన త్రాగించాలని,తల్లులు ఆరోగ్యకరమైన పౌష్టికా హారం తీసుకోవాలని అన్నారు. పుట్టిన బిడ్డకు ముర్రుపాలు అమృతంతో సమానమని అన్నారు. తల్లి శిశువుకు పాలు ఇవ్వడం వల్ల రొమ్ము క్యాన్సర్ వంటి ప్రాణాంత కమైన వ్యాధులు దారి చేరవని తల్లులు పాలు ఇవ్వడం వలన కాన్పు తర్వాత రక్తస్రావ ప్రమాదం తగ్గడంతో పాటు త్వరగా కోలుకుంటారని తెలిపారు. ముర్రు పాలతో రోగనిరోధక శక్తి పెరగడమే కాకుండా శిశువుకు సమతుల్యమైన ఆహారం అందుతుందని అన్నారు. తల్లిపాలలో పుష్కలమైన ప్రోటీన్లు విటమిన్లు ఉండడంతో పాటు పిల్లలను రక్తహీనత బారిన పడకుండా కాపాడు కోవచ్చని అన్నారు.అంగన్ వాడీటీచర్లు ఏర్పాటు చేసిన పౌష్టికాహారం స్టాల్ ను సందర్శించి వివిధ రకాల పౌష్టికాహారం చూసి ఆనందం వ్యక్తం చేశారు. గర్భవతులు బాలింతలకు ఇచ్చే పౌష్టికాహారాన్ని తప్పకుండా వారికి అందిం చాలని సూచించారు సూపర్వైజర్ పద్మ చిన్నారులకు అన్నప్రాసన్న, గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, విమల, ఉమా, సాధిక బేగం అర్చన, ఆయాలు, టీచర్లు పాల్గొన్నారు.

## ఛలో హైదరాబాద్ పోడు భూముల సాధన ర్యాలి

**మా భూమి- మా హక్కు**

**పోడు భూముల కోసం పాదయాత్ర**




**తాండూర్, ఆగస్టు 7(ప్రజాజ్యోతి) :** పోడు భూములపై హక్కుల సాధన కోసం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండ లానికి చెందిన దిందా గ్రామ రైతులు బుధ వారం పాదయాత్ర ప్రారంభించారు. సుమారు 20 మంది రైతులు గ్రామం నుండి హైదరాబాద్ దాకా కాలి నడకన వెళ్లేందుకు బయలుదేరారు. గురువారం తాండూరు మండల్‌కు చేరుకొని రేపల్లెవాడ వద్ద గల శ్రీరామ జిన్నింగ్ మిల్ వద్ద బస చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నేళ్లుగా సాగుచేసుకుం టున్న పోడు భూములను అటవీశాఖ అధికారులు స్వాధీనపరచుకునేందుకు కంచెలు వేస్తున్నారు. పం టలు వేయకుండా అడ్డుకుంటున్నారు. దిక్కుతోచని స్థితిలో ఉన్న మేము, హైదరాబాద్ వెళ్లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, అధికారులకు మా గోడును చెప్పేందుకు పాదయాత్ర చే పట్టాం అని ఆవేదన వ్యక్తం చేశారు. దీందా నుంచి హైదరాబాద్ వరకు సుమారు 400 కి.మీ. దూరం ఉండటంతో వారం రోజుల పాటు పాద యాత్ర కొనసాగనుంది. పోడు భూముల రక్షణకు తమదైన పోరు చే యాలన్న సంకల్పంతో రైతులు పాదయాత్ర చేస్తుండ గా, పలువురు మద్దతు తెలిపారు. సంబంధిత అధికా రులు, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తక్షణమే భూవివా దాలకు పరిష్కారం చూపించాలని కోరుతున్నారు..

## నీరుపేదలంతా నా కుటుంబ సభ్యులే

**ఎమ్మెల్సీ పురాణం సతీష్ కుమార్,**



**చెన్నూరు, ఆగస్టు 7(ప్రజాజ్యోతి) :** నిరుపేదలంతా తన కుటుంబ సభ్యులేనని ప్రతీ ఆడపడుచు పెళ్ళికి తన ఇంటి నుండి సారె పంపించడమే తన కనీస భాధ్యతని ఉమ్మడి ఆదిలాబాద్ మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం రోజున కోటపల్లి మండల కేంద్రానికి చెందిన రాజన్న అనే ఆదివాసీ కుమార్తె వివాహానికి తనవంతుగా ఇరవై వేల నగదుతో పాటు 30వేల రూపాయల బంగారు ఆభరణాలు బట్టలు అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, కోటపల్లి మండల ప్రజల అభిమానం వెల కట్టలేనిదని, ప్రతీ ఒక్కరినీ కుటుంబ సభ్యులుగా భావిస్తూ వారికి ఎల్లవేళలా అండగా ఉంటానని సతీష్ కుమార్ తెలిపారు.

## జర్నలిస్టుల పాత్ర సమాజంలో కీలకం

**ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా రాందాస్‌కు సన్మానం**

**ఆసిఫాబాద్, ఆగస్టు 7(ప్రజాజ్యోతి) :** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడు రాందాస్ ను ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్యాం నాయక్ శాలువతో సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల పాత్ర సమాజంలో చాలా కీలకమని అన్నారు. అంతేకాకుండా జర్నలిస్టులే సమాజ మార్గదర్శకులనీ కొనియాడారు. నూతన అధ్యక్షుడు రాందాస్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు రాజు, సభ్యులు వెంకటేష్, శ్రీనివాస్, శ్రీకాంత్,మీనేష్,రాజు, ఇతర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలి

**బిజెపి జిల్లా సీనియర్ నాయకులు రామగౌని మహిదర్ గౌడ్**

**తాండూర్, ఆగస్టు 7(ప్రజాజ్యోతి) :** అర్హులైన ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించి నిర్మాణానికి తోడుపాటున అందించాలని బిజెపి జిల్లా సీనియర్ నాయకులు రామగౌని మహిధర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు అన్యాయం జరుగుతుందని అర్హులైన ఎస్సీ ఎస్టీ బీసీ ఇతర వర్గాలకు సంబంధించినటువంటి నిరుపేదలను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి నిరుపేదకు ఇల్లు ఇస్తామని ఇచ్చినటువంటి హామీని నిలబెట్టుకోవాలని లేనియెడల బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరుపేదల పక్షాన ఆందోళన చేపట్టి



ఉద్యమిస్తామని తెలియజేశారు. ఆర్టీసీ మహిళల ఉచిత ప్రయాణాన్ని స్వాగతిస్తున్నామని కానీ ఆటో డ్రైవర్ల స్థితిగతులను దృష్టిలో పెట్టుకొని వారికి ప్రభుత్వ అండగా నిలబడాలని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్లకు ఉపాధి లేకుండా చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని లేనియెడల రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. బిజెపి స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానంలో పోటీ చేస్తుందని విజయం బిజెపి వైపే ఉందని ప్రజల ఆశీస్సులు బీజేపీ వైపు ఉన్నాయని తెలియజేశారు.

## సామాజిక సేవలో ప్రతి ఒక్కరూ ముందుండాలి



**మంచిర్యాల, ఆగస్టు 7(ప్రజాజ్యోతి) :** సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములై ముందుండాలని రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ కంకణాల భాస్కరరెడ్డి, సీనియర్ నాయకులు తుల మధుసూదనరావు పిలుపునిచ్చారు. గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రం లోని ఆనంద నిలయంలో చిన్నారులు, వృద్ధులకు ఫ్యామిలీ ఫ్రెండ్స్ సంస్థ ఆధ్వర్యంలో అన్నదానం, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేదలకు చేయూత నందించడం ప్రతి ఒక్కరి బాధ్యత. ఆశ్రమాల్లో వివిధ కారణాలతో ఆశ్రయం పొందిన వారికి బాసటగా నిలవాలి. మహానీయులు చూపిన మార్గంలో నడుచు కుంటూ ఇతరులకు స్ఫూర్తిగా ఉండాలి. కేవలం శుభకార్యాల్లోనే కాకుండా ఏ సందర్భంలో నైనా గూడు లేని అభాగ్యులతో కలిసి, వారి ఆనందంలో భాగస్వాములవ్వాలి. రాజ్యాంగం హామీ ఇచ్చిన కూడు, గుడ్డ, విద్య, వైద్యం అందించేందుకు తోటి వారికోసం ప్రతి ఒక్కరూ ముందు కొస్తేనే సమాజం ముందుకు సాగుతుంది" అని వివరించారు. మౌనిక, శ్రీతని, సితార, విజయ్, ప్రదీప్, ధర్మేందర్, ప్రవీణ్, వాణి, భార్గవి, రాణి, అనూష, నాగమణి, బిక్షపతి, శ్రీనివాస్, రాజమల్లు, సంతోష్, జనార్దన్, సుధా, రాజ్‌కుమార్, అజయ్ పాల్గొన్నారు.

## సరస్వతి కెనాల్ ద్వారా నీటిని విడుదల చేసిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.

**లక్ష్మణచాంద, ఆగస్టు 7(ప్రజాజ్యోతి) :** శ్రీరాం సాగర్ ప్రాజెక్ట్ సరస్వతి కాలువ ద్వారా బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గురువారం రోజున దిగువ ప్రాంతాలకు 800 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేసినట్లు తెలిపారు. సరస్వతి కెనాల్ పరివాహక ప్రాంత రైతులు నీటిని సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని సూచించారు. తర్వాత ఎమ్మెల్యే లక్ష్మణ చాందలోని పులి చెరువు, ఊర చెరువు తూములను పరిశీలిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, మండల అధ్యక్షులు మార గంగారెడ్డి, గాండ్ల చిన్నయ్య, నాయకులు సరికెల గంగన్న, హరీష్ రెడ్డి, అడ్వాల రమేష్, రాజేశ్వర్, ముత్యం రెడ్డి, రమేష్ రెడ్డి, నర్సారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, సాగర్, అశోక్, జీవన్ రెడ్డి, నవీన్, నరేష్, సాయన్న, సంతోష్, గంగారెడ్డి, గంగయ్య, నాగయ్య, ఉదయ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# మంచిర్యాలను అక్షరాస్యత జిల్లాగా తీర్చిదిద్దాలి

**జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య**

**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 7(ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లాను నిరక్షరాస్యులు లేని అక్షరాస్యత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య అన్నారు. నవభారత సాక్షరత కార్యక్రమంలో భాగంగా గురువారం నిర్వహించిన జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య, విద్యాశాఖ అదనపు సంచాలకులు శ్రీనివాస చారి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమం ప్రత్యేకంగా 3 అంశాలతో ఉంటుందని, మొదటిది 15 సంవత్సరాలు దాటిన నిరక్షరాస్యులకు విద్యను అందించడం, రెండవది 10వ తరగతి, ఇంటర్ అనుత్తీర్ణులైన వారిని ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయడం, మూడవది సమాజంలో ప్రత్యేక అవసరాలు కలిగిన వారికి చేయూత అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ అక్షరాస్యతా కార్యక్రమాలలో పాల్గొని సమాజంలో ఉన్న నిరక్షరాస్యతను నిర్మూలించవలసిన అవసరం ఉందని, ప్రతి మండలం నుండి ఇద్దరు రిసోర్స్ పర్సన్లు మండల కేంద్రంలో జరిగే శిక్షణలో పాల్గొని గ్రామస్థాయిలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. 1971



నుండి వయోజన విద్యా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, ఇందులో భాగంగా జిల్లాలోని 31 వేల 435 మంది నిరక్షరాస్యులను గుర్తించి వాలంటీర్ల ద్వారా చదువు చెప్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఛత్రు నాయక్, కమ్యూనిటీ మొబైల్ అధికారి చౌదరి, క్వాలిటీ కోఆర్డినేటర్స్ సత్యనారాయణమూర్తి, శ్రీనివాస్, జిల్లా సైన్స్ అధికారి రాజగోపాల్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో సంపూర్ణ అక్షరాస్యతకు కృషి





## ప్రతి ఒక్కరూ సహకరించాలి

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 7(ప్రజాజ్యోతి) :** ఆదిలాబాద్ జిల్లాలో సంపూర్ణ అక్షరాస్యతకు కృషి చేస్తున్నా మని, సంపూర్ణ అక్షరాస్యతకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఉల్లాస్ జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రమం వయోజన విద్య నవభారత్ సాక్షరత కార్యక్రమం గురువా రం స్థానిక డైట్ కళాశాల లో ఏర్పాటు చేసిన డి ఆర్ డిఓ, మెప్మ సిబ్బందికి జిల్లా రిసోర్స్ పర్సన్ లకు నిర్వహించిన శిక్ష ణకు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిక్షణా మాన్యు వల్, అక్షర వికాసం, మార్గదర్శి కరదీపిక బుక్స్ ను జిల్లా కలెక్ట ర్ ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సేర్ప్ , డి ఆర్ డిఓ, సిసి, మె ప్మా ఆద్వర్యంలో ఉల్లాస్ కా ర్యక్రమం ద్వారా 32821 మం ది చదువురాని , వయోజన వి ద్యకు అర్హులైన వారిని గుర్తిం చడం జరిగిందనీ, 25,996 మందిని ఉల్లాస్ యాప్ లో రిజిస్ట్రేషన్ చేయడం జరిగిం దని తెలిపారు. వయోజన విద్యా ద్వారా చదువు నేర్పిం చేందుకు వాలంటీర్లు 1192 మందిని ఉల్లాస్ యాప్ లో రిజి స్ట్రేషన్ చేసుకోవడం జరిగింద నీ, ప్రభుత్వం నిర్దేశించిన ల క్ష్యం 26, 312 కు చేరువలో ఉ న్నామని త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఓపెన్ స్కూల్ లో 1698 టార్గెట్ కాగా లక్ష్యాలను అధిగమించి 2753 ఐడెంటిఫై చేయడం జరిగింద ని, 625 మంది వెబ్సైట్ లో రి జిస్టర్డ్ చేసుకున్నారని, అడ్మి ష న్ లు ఈ నెల ఆగస్ట్ 18 వరకు చివరిగా నిర్ణయించడం జరి గిందని పేర్కొన్నారు. వయోజ నులకు విద్యను అందించే దిశ గా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉల్లాస్ కార్యక్రమం కింద, జిల్లా స్థాయిలో శిక్షణా కార్యక్రమాన్ని డైట్ కళాశాల ఈ శిక్షణ పై ఉ ల్లాస్ నూతన కార్యక్రమాల ద్వారా వయోజనులలో చదు వుపట్ల ఆసక్తిని పెంపొందించ డమే కాక, దేశ అభివృద్ధికి దో హదపడే పౌరులను తయారు చేయవచ్చు" అని పేర్కొన్నా రు. జిల్లాలో అక్షరాస్యత శాతం 66 ఉందని, వంద శాతం పూర్తి చేయుటకు కృషి చేయాలనీ, మహిళల్లో అక్షరాస్యత పెంచు టకు అవగాహన కల్పించాల ని అన్నారు. ఈ శిక్షణా కార్య క్రమం ద్వారా డి ఆర్ పి లు అవగాహన కల్పించుకొని మం డల విటిసి లకు అవగాహన కల్పించి వారు తమ ప్రాంతా ల్లో ఉల్లాస్ కార్యక్రమాన్ని మ రింత సమర్ధవంతంగా అమలు చేయడానికి సిద్ధంగా ఉండాల ని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో డి ఆర్ డిఓ రవిందర్, మున్సిపల్ కమిషనర్ సీవీయ న్ రాజు, ఒపెన్ స్కూల్ కో ఆర్డి నేటర్ అశోక్, డీఈఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి గోస గోడును పట్టించుకోండి

- అంగన్వాడి భవనం ఉన్న టీచర్ ఆయా లేక వెల వెల
- పిల్లలు పౌష్టికాహారానికి దూరం
- పభుత్వం లక్ష్యానికి దూరం
- అంగన్వాడి అర్ధనాదమును అధికారులు ఆలోచన చేయాలి
- మేడిగూడ గ్రామస్తులు

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 7(ప్రజాజ్యోతి) :** అన్ని ఉన్న అల్లుని నోట్లో శని అన్న చందంగా తయారు అయింది. సాత్నాల మండలం లోని మేడిగూడ కెనాల్ అంగన్వాడి కేంద్రం పరిస్థితి 500 వరకు జనాభా ఉన్నపటికీ సొంత భవనం ఉండి టీచర్ ఆయా లేక వెల వెల బోతున్నది అని గ్రామస్తులు వాపోతున్నారు. ముఖ్యంగా కేంద్రానికి టీచర్ లేకపోవడంతో పిల్లలు పౌష్టికాహారానికి దూరంగా ఉండవలసి వస్తుందని తెలిపారు. అలాగే జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టిని సారించి చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలని యువత గ్రామస్తులు కోరుతున్నారు.



# భారతదేశ కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన యోగ






## నిత్యజీవితంలో యోగ ను ఒక భాగం చేసుకోవాలి

## ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 7(ప్రజాజ్యోతి) :** యోగా ద్వారా భారతదేశ కీర్తి ని, సంస్కృతిని ప్రపంచానికి చాటి చెప్పడం జరిగిందని, యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకుంటే ఎన్నో లాభా లు ఉన్నాయని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తెలి పారు. మావల లోని రత్నా గా ర్డెన్స్ లో గురువారం తెలంగా ణ యోగాసన స్పోర్ట్స్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో నిర్వహిం చిన రాష్ట్ర స్థాయి 6 వ యోగా పోటీలను ఆయన ప్రారంభిం చారు. ఈ సందర్భంగా పలువు రు విద్యార్థులు చేసిన యోగ విన్యాసాలు విశేషంగా ఆకట్టు కున్నాయి. రాష్ట్ర స్థాయి పోటీ లను జిల్లాలో నిర్వహించడం గ ర్వకారణమని ఎమ్మెల్యే పేర్కొ న్నారు. ప్రధాని నరేంద్ర మోడీ చొరవతో ప్రపంచవ్యాప్తంగా యోగాను అధికారికంగా జరు పుకుంటున్నామన్నారు. యోగాను ప్రతి ఒక్కరు సాధన చేయా లని, తద్వారా ఆరోగ్యం తో పా టు మానసిక ప్రశాంతత లభి స్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలు జిల్లాల నుంచి వచ్చిన యోగా టీచర్లు, నాయకులు గోవర్ధన్ రెడ్డి, తిరుపతి, లాల మున్నా, సుహాసిని రెడ్డి, ద యాకర్ తదితరులు ఉన్నారు.

# నకిలీ బిల్లుల వ్యవహారంలో ఏఈ సస్పెండ్

## కలెక్టర్ అభిలాష అభినవ్.



**నిర్మల్ జిల్లా ప్రతినిధి , ఆగస్టు 7 (ప్రజా జ్యోతి) :** ముధోల్ మండ లంలోని ఎడ్ బిడ్ పీఆర్ పనుల్లో నకిలీ బిల్లుల వ్యవహారం వెలుగు లోకి రావడంతో అక్కడి అసిస్టెంట్ ఇంజినీర్ సురేందర్‌ను సస్పెండ్ చేసినట్టు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. ఈ వ్యవహారం తమ దృష్టికి వచ్చాక తదుపరి విచారణకు ఆదేశించినట్లు కలెక్టర్ గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. నకిలీ బిల్లుల వ్యవహారం నిజమేనని తేలినందున ఆయన్ను సస్పెండ్ చేయడం జరిగిందని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులు చట్టవిరుద్ధంగా వ్యవహరించకూడదని, భవిష్యత్‌లో ఇటువంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఉద్యోగులందరూ క్రమశిక్షణతో, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని సూచించారు.

# రిమ్స్ లో చికిత్స పొందుతున్న బాదితులను పరామర్శించిన ఎమ్మెల్యే



**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 7(ప్రజాజ్యోతి) :** బోథ్ మండలంలోని పిప్పల్ ద రి గ్రామానికి చెందిన తొడ సం సోనేరావ్ నివాసంలో ఇటీవల జరిగిన హెచ్ పీ గ్యాస్ ప్రమా దంలో గాయపడి ఆదిలాబాద్ రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసు పత్రిలో చికిత్స పొందుతున్న 6 గురు బాదితులను గురువారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ పరామర్శించారు. ఈ సంద ర్భంగా క్షతగాత్రులకు ధైర్యం చెప్పారు. రిమ్స్ డైరెక్టర్ తో మాట్లాడి అందరికి మెరుగైన వైద్యం అందించాలని సూచిం చారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకు రా వాలని అన్నారు. ఎమ్మెల్యే వెంట మాజీ సర్పంచుల సం ఘం అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ స్వామి, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, తిరుమల్ గౌడ్, శ్రీరామ్ నాయ క్, చంద్రమోహన్, కేదారేశ్వర్ రెడ్డి, ఇష్తేకార్ ఉ న్నారు.

# ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వాగు దాటుతున్న గిరిజనులు

## ఏండ్లు గడుస్తున్నా పట్టించుకోని అధికారులు నాయకులు


## కొత్తపల్లి గ్రామానికి బ్రిడ్జి నిర్మించాలి కోరుతున్న గిరిజనులు

**బజార్హత్నూర్, ఆగస్టు 7(ప్రజాజ్యోతి) :** బజార్హత్నూర్ మండల కేంద్రంలోని కొత్తపల్లి గ్రామానికి సమీపంలో ఉన్న వాగు దాటేందుకు వంతెన లేకపోవడంతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మధ్యాహ్నం వర్షం కురియడం వల్ల వాగు పొంగి పొర్లడం వల్ల వాగులో నుంచి ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వాగు దాటుతున్నారు. గురువారం నిత్యవసర సరుకులకు చేతపట్టుకుని వాగు దాటాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న మండల తహసిల్దార్ శ్యాంసుందర్. కార్యాలయ బృందం మరియు పోలీసులు అక్కడికి వెళ్లి వాగు దాటుతున్న గ్రామస్తులను చూసి చాలా బాధాకరం గా ఉందని అన్నారు. ప్రభుత్వానికి తెలియపరుస్తామని అన్నారు. కర్రల సహాయంతో ఉధృతంగా పారుతున్న వాగును దాటించారు. అధికారులు. నాయకులు స్పందించి వాగు పై వంతెన నిర్మించాలని గిరిజనులు కోరుతున్నారు.



## బిసి రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ డ్రామా

### ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్



ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 7(ప్రజాజ్యోతి) : బీసీల రిజర్వేషన్ల పేరుతో కాం గ్రెస్ పార్టీ ఢిల్లీకి వెళ్ళి ధర్నాలు చేయడం విడ్డూరంగా ఉందని, రిజర్వేషన్ ల పేరుతో కాంగ్రెస్ పార్టీ ఓ డ్రామా ఆడుతోందని బిజెపి శాసన సభాపక్ష ఉప నేత, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ విమర్శించారు. గురు వారం స్థానికంగా కలిసిన విలేఖరులతో ఆయన మాట్లా డుతూ రాష్ట్రంలో బీసీలకు రి జర్వేషన్ల పేరుతో ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించడం ఏంటో కాంగ్రెస్ ఇప్పటికీ సమాధానం చెప్పలేదని అన్నారు. నామ మాత్రంగా బిల్లు ప్రవేశపెట్టి, కాంగ్రెస్ పార్టీ ధర్నాలు చేస్తదని తాము ఆనాడే అసెంబ్లీలోనే చె ప్పామని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అదే చేస్తోందని ఆయన పే ర్కొ న్నారు. కామారెడ్డి డిక్లరేష న్ అమలు చేయకుండా ఎవరు ఆపుతున్నారో కాంగ్రెస్ పార్టీ చె ప్పాలని డిమాండ్ చేశారు. బీసీ సబ్ ప్లాన్ కింద ఏడాదికి 20, 000 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తామని చెప్పి, ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా ఏ ఆర్టికల్, ఏ షెడ్యూల్ అడ్డుపడుతున్నాయ ని ప్రశ్నించారు. బీసీలను మో సం చేసిన బీఆర్ఎస్ బా టలో నే కాంగ్రెస్ పార్టీ కూడా నడు స్తోందని ఆరోపించారు.

## విద్యార్థుల పఠన సామర్థ్యాలను పెంపొందించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి



వాంకిడి, ఆగస్టు 7(ప్రజాజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల పఠన సామర్థ్యాలను పెంపొందించాలని కొమరం భీమ్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు కొమురం భీం జిల్లాలోని వాంకిడి మండలం ఇందాని గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి వంటశాల ఆహారం నాణ్యత, హాజరు పట్టికలు, తరగతి గదులు పరిసరాలను పరిశీలించారు సందర్భంగా కొమరం భీమ్ జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థిని విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలను కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు ఈ క్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచి విద్యార్థుల పఠన సామర్థ్యాలను పెంపొందించాలని తెలిపారు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు కార్యక్రమంలో సంబంధిత అధికారులు ఉపాధ్యా యులు తదితరులు పాల్గొన్నారు.



## ప్లాట్ యజమానులపై దౌర్జ న్యం కేసులో ఒకరి అరెస్టు

- ఇదివరకే ఆదిలాబాద్ పట్ట ణంలోని స్థలాల కబ్జాల కేసు లలో నిందితుని పాత్ర
- నకిలీ దస్తావీజులు సృష్టించి, భూములను ఆక్రమించి, అ మాయకులను మోసం చేస్తున్న నిందితుడి అరెస్ట్
- ఇదివరకే ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్, టూ టౌ న్ పోలీస్ స్టేషన్ లలో ఒక్కొక్క కేసు నమోదు
- సీఐ కె. ఫ ణీందర్




ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 7, (ప్రజా జ్యోతి) కొత్తగా ఏర్పడిన సాత్నాల మండలం మాంగుర్లా గ్రామా నికి చెందిన సయ్యద్ అహ్మద్ ప్రస్తుతం ఆదిలాబాద్ లోని 2-191, ఎస్.ఎస్. గార్డెన్, బృం దావన్ కాలనీలో ఉంటున్నా డు. అయితే గత బుధవారం సాయంత్రం 6 గంటల సమ యంలో, శాంతినగర్, ఆదిలా బాద్ కు చెందిన బాధితుడు ఆదిగోపుల శ్రీనివాస్(48), ఆది లాబాద్ గ్రామీణ పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేయగా, ఫిర్యాదు లో తెలిపిన వివరాల ప్రకారం, ఫిర్యాదుదారు 2012లో శ్రీరా మ్ కాలనీకి చెందిన దీకొండ ప్ర భాకర్ నుంచి ప్లాట్ నెం. 73 (సర్వే నెం. 68/బి/44/1)ను కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ తన పేరుపై చేయించుకున్నాడు. అ ప్పటి నుంచి తానే ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకొని ఉపయో గించుకుంటూ, ఫెన్సింగ్, గోడ లు నిర్మించాడు. గత 2023 జనవరి 21వ తేదీన సుమారు మధ్యాహ్నం 4 గంటల సమ యంలో, ఫిర్యాదుదారు ఇతర పొరుగు ప్లాట్ యజమానులు రాథోడ్ భీమ్ రావు, కర్మంకర్ హేమంత్ కుమార్, పోలకొండ సంతోష్, పెర్ల గంగయ్య లతో కలిసి అక్కడ ఉండగా, సయ్య ద్ హైమద్, మరికొందరు కూలీ కార్మికులు కలిసి ఆ ప్లాట్లలోకి బలవంతంగా ప్రవేశించి, లో హ పు రాడ్లతో, ఇతర పరికరా లతో ఫెన్సింగ్, గోడలు ధ్వంసం చేసినట్లు తెలిపారు. వారు త మకున్యాయపత్రాలున్నాయని చెప్పినప్పటికీ, వారు నకిలీ ప త్రాలను చూపించి, అసలు ప త్రాలను బలవంతంగా లాక్కొ ని, చంపుతామన్న భయానక బెదిరింపులకు దిగారని ఫిర్యా దుదారుడు తెలిపారు.సదరు బెదిరింపుల వల్లనే అప్పట్లో పోలీస్ స్టేషన్ కు రావలసిన ప్పటికీ భయంతో ఫిర్యాదు చేయలేకపోయినట్టు తెలిపా రు. ఫిర్యాదును స్వీకరించిన పోలీస్ అధికారులు సంబంధి త వ్యక్తులపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగిస్తున్నారు. తదుపరి విచారణ కొనసాగుతుందని తెలిపారు. ఇతనిని గురువారం అరెస్టు చేసి న్యాయస్థానానికి తరలించడం జరిగిందని తెలి పారు. ఇతనిపై ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ లో, రెండవ పట్టణ పోలీస్ స్టేష న్ లో ఇలాంటి నకిలీ పత్రాల ను సృష్టించిన కేసులు నమో దు అయినట్టు తెలిపారు. ప్రజ లను మోసగిస్తూ నకిలీ పత్రా లను సృష్టిస్తూ బలవంతంగా వారి స్థలాలను కబ్జా చేస్తున్న వారిపై జిల్లా పోలీసు యంత్రాం గం కఠినంగా వ్యవహరిస్తుంద ని హెచ్చరించారు. బాధితులు ఎవ్వరైనా నిర్భయంగా జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్ర దించవచ్చని, పోలీసు యం త్రాంగం సరైన రక్షణ చర్యలు చేపడుతూ వారికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

## పాఠశాలకు సరైన రహదారి లేక విద్యార్థులకు తీవ్ర ఇబ్బంది

### డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టిక నంద్

వాంకిడి, ఆగస్టు 7(ప్రజాజ్యోతి) : వాంకిడి మండలంలోని తేజాపూర్ ఎం పీ పీ యస్ పాఠశాలలో సుమారు 55 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు దాంతోపాటు పక్కనున్న ఆదర్శ అంగన్వాడి కేంద్రంలో సుమారు 25 మంది బాల బాలికలు, గర్భిణీ స్త్రీలు వస్తూ వెళుతూ ఉంటారు కానీ అక్కడ ప్రధాన సమస్యగా రోడ్డు మీద మురికి నీళ్లు వచ్చి చేరి విద్యార్థులకు, అంగన్వాడి కేంద్రం లోని బాల బాలికలు గర్భిణీ స్త్రీలకు రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలిగి స్తున్నాయి అని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గెడం టీకానంద్ అన్నారు అక్కడ సరైన మురికి కాలువ లేక పాఠశాల ముందు అంగన్వాడి కేంద్రం ముందు మురికినీలు చేరి తీవ్ర ఇబ్బంది కలిగిస్తున్నాయని దీని ద్వారా విద్యార్థులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది దాంతోపాటు మురికి నీళ్లు లో దోమలు ఎక్కువగా ఉండటం వల్ల విద్యార్థు లను దోమలు కుట్టడం తో విషజ్వరాలు బారిన పడే అవకాశం ఉందని విద్యార్థుల ఆరోగ్యాల కు భద్రత కల్పించాలని చదువుకు దూరం కాకుండా చూడాలని మండల విద్యాశాఖ అధికారి, మండల ఎంపీడీవో స్థానిక



గ్రామపంచాయతీ కార్యదర్శి స్పందించి విద్యార్థుల చదువును దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు ఆటంకం కలగకుండా సరైన రోడ్డు మార్గం కల్పించాలని అక్కడ నిలువ ఉన్న మురికి నీటిని త్వరగా శుభ్రం చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గెడం టీకా నంద్ డిమాండ్ చేశారు కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి వడ్లురీ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## మంచిర్యాల గోల్డెన్ జూబ్లీ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ తల్లి పాల వారోత్సవాలు

### 15 మంది గర్భిణీ మహిళలకు సన్మానం

మంచిర్యాల, ఆగస్టు 7(ప్రజాజ్యోతి) : మంచిర్యాల గోల్డెన్ జూబ్లీ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి జాతీయ తల్లి పాల వారోత్సవాలను నిర్వహించి 15 మంది గర్భిణీ మహిళలకు సన్మానం చేశారు. లయనిస్టిక్ ఇయర్ 2025-26 లో 320-జి జిల్లా క్యాలెండర్ ఈవెంట్స్ ఆగస్టు, 1 నుంఛి 7 వరకు జాతీయ తల్లి పాల ఉత్సవాలు జరుగుతాయి.దీనిలో భాగంగా మంచిర్యాల గోల్డెన్ జూబ్లీ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తిలక్ నగర్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా లయన్ డాక్టర్ కె. సుష్మ రెడ్డి పాల్గొని, తల్లి పాల విశిష్టతను తెలిపారు . ప్రతీ తల్లి తన శిశు వుకు పాలు తప్పకుండా పట్టించాలని, తద్వారా శిశువుకు సంపూర్ణమైన పోషకాలు అందుతా యని, అపుడే తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పిల్లల తల్లులకు, గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించి, పండ్లు, బ్రేడ్ లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో గోల్డెన్ జూబ్లీ అధ్యక్షులు లయన్ కె. కిరణ్ కుమార్,లయన్ డాక్టర్ కె.



సుగుణాకర్ రెడ్డి, లయన్ కె. రాకేష్ రెడ్డి,లయన్ మోదుంపురం వెంకటేశ్వర్, లయన్ డాక్టర్ జెట్టి లత, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మజీద్, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు రమా దేవి, తిలక్ నగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరాకేశ్, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.